రు వారం
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదవండి!
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 285

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సరకుల వెంటనే డిలివరీ చేయుటకు
పూచీపడెదము
తంతి : "ARULMART" ఆఫీసు ఫోన్ : 21806
నివాసం .. : 62806
మోతీబాబా ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్
హెడ్ ఆఫీసు: వరదా ముత్తియప్పన్ వీధి, మద్రాసు
తిరుచ్చి, దిండిగల్ మీదగా మదురకు ప్రతిదినం హెవీ లారీ సర్వీసు
బ్రాంచీలు : తిరుచ్చి, దిండిగల్ & మధురై.
వరదపైన రేట్లు. త్వరితపైన సేవ.
ప్రొప్రయిటర్లు : జ్యోతి వేస్ట్ పేపర్ కంపెనీ

గురువారం 19-1-1961 ××× THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ముఖ్యమంత్రితో సహకారానికి ఐక్యసంఘటన నాయకుని హామీ

ప్రధాని నెహ్రూ లేఖకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం

సంతకాల సేకరణతో సంబంధం లేదని వివరణ: పార్టీకార్యవర్గం ఏర్పాటుపట్ల అసంతృప్తి ప్రసక్తి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి: 19: ప్రధాని శ్రీ నెహ్రూ సూచన మేరకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యతో సంపూర్ణ సహకారముతో పని చేయటానికి సర్వదాసిద్ధమేననీ, అయితే శాసనసభ కాంగ్రెస్ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనవారు కాంగ్రెస్ పక్షములోని అందరి సభ్యుల విశ్వాసాన్ని చూరగొనేటట్లు వ్యవహరించాలనీ ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, భారతప్రధాని శ్రీ నెహ్రూ, తమకు వ్రాసిన లేఖకు సమాధానంగా జాబు పంపించారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

భారత ప్రధానమంత్రి తన లేఖలో ఆర్థికమంత్రితో భావనగరి లోని రాష్ట్ర వ్యవహారాలు మాట్లాడాలని అనుకున్నానని అయితే, అది సాధ్యపడలేదనీ వర్గ విభేదాలు లేకుండా అంతా ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తూ సంఘను బలపర్చాలని వ్రాసినట్లు తెలుస్తున్నది.

దానికి సమాధానముగా ఆర్థికమంత్రి, పూర్వపుముఖ్యమంత్రి కాంగ్రెసుఅధ్యక్షులు నల్లి ఇప్పటి ముఖ్యమంత్రి అధికారములోకి వచ్చినప్పటినుంచి, రాష్ట్రములోను, సంస్థలోను ఏర్పడిన పరిస్థితులను సూలముగా ప్రస్తావించి, కలిసికట్టుగా పని చేయటానికి సిద్ధమేనని వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ మధ్యన నియమించబడిన శాసనసభా కాంగ్రెస్ పక్ష కార్యవర్గములో ఒకేవర్గానికి చెందిన వారు ఉన్నారనీ, చాలామంది శాసనసభ్యులకు అసంతృప్తి ఏర్పడిందనీ, ఆ అసంతృప్తి తొలగించి అందరి మన్ననలను సభానాయకులు పొందవలసి ఉన్నదనీ ఈ కృషిలో తమ సహకారము ఎప్పటికీ లభ్యమవుతుందనీ వారు తెలిపారట. ఈ కార్యవర్గ నియామకము అసంతృప్తికరముగా ఉన్నదనీ, కార్యవర్గాన్ని రద్దుచేసే విషయాన్ని ఆలోచించడానికి కొందరు సభ్యులు సభానాయకుని పొందమాటేవాన్ని పిలవవలసినదిగా ఒక విజ్ఞప్తిని పంపడానికి సంతకాలు సేకరించడములో తమ కెట్టి సంబంధము లేదనీ, ముఖ్యమంత్రితో తాము సర్వ సహకారాలు ఇస్తున్నామనీ తెలిపారని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖ అనంతరం సంతకాలు సేకరిస్తున్న నాయకులు సభానాయకునికి పార్టీ సమావేశాన్ని పిలవవలసినదిగా విజ్ఞప్తిని ఇప్పుడు పంపించేదీ లేనిదీ రేపు ఐక్యసంఘటన నాయకులు తేల్చుకుంటారని అంటున్నారు. ఒకనెలలో శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభం కానున్నది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి ఎలాగూ పార్టీ సమావేశాన్ని పిలుస్తారు. పైగా ఇప్పుడు వారు ఏర్పాటుచేసిన కార్యవర్గం అధికార కాలంగూడా నెలరెండు నెలలు లోపల పూర్తి అవుతుంది. ఈలోపల వర్గ దృక్పథము లేకుండా అప్పటికి అందరికీ ప్రాతినిధ్యం వహించే కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు. ఈలోపల రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం శాసనసభాపక్ష కార్యవర్గము సంయుక్త సమావేశంజరిపి పంచ్చలో ఐకమత్య సాధనకు చర్యలు తీసుకోవచ్చు. శాసనసభా కాంగ్రెస్ పక్షం వారు ఇచ్చిన అధికారాన్ని బట్టి నాయకులు అప్పటి పరిస్థితులల్లో వారికి ఉచితమని లోచినరీతిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు అది సరిలేదని దాన్ని నిరసించటం ఎవరికీ మర్యాదకాదు. ఇటువంటి నిరసన తెలుపటానికి బదులు విశ్వాసములేదని తెలుపటం ఉత్తమం. అది శ్రేయస్కరము కాదు. కనుక ఈవిషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఐక్యసంఘటన నాయకులల్లో కొందరు వాదిస్తున్నట్లు తెలుస్తోంది.

శ్రీ నెహ్రూ వ్రాసినలేఖ దృష్ట్యా శాసనసభా కాంగ్రెస్ పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయమనడము తన ప్రాథమికహక్కు అని ఐక్యసంఘటన వారు ఎంత చెబుతున్నా అటువంటి నోటీసు పంపేముందర ఒకటికి రెండు సార్లు ఆలోచించవలసి ఉంటుందనీ అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు ఆ నోటీసు అందటముతోటే ఇంతవరకు మెత్తని నైఖరి అవలంభిస్తున్న ముఖ్యమంత్రి ఐక్యసంఘటనకు చెందినవారిని చెప్పకుంటున్న మంత్రులను పిలిపించి ఇంగులో మీ మీపాత్రలు ఎంతవరకు అని నిగ్గదీసి అడిగే అవకాశాలు కనిపిస్తోంది. మంత్రివర్గములో ఉంటూ ముఖ్యమంత్రికి వ్యతిరేకముగా జరిగే ఏ ఉద్యమములోగానీ మంత్రులైనవారు వర్తించడము ప్రజాస్వామ్య విరుద్ధమనీ వారికి తెలుపవచ్చు.

అదీగాక 'నీకు వ్యతిరేకముగా పని చేయ నిశ్చయించాము.' అని చెబుతున్నవారిని కార్యవర్గములో సభానాయకుడు ఎట్లా వేస్తాడు అని వారి పన్నిహితులు చెబుతున్నారు.

ముఖ్యమంత్రిపై పగోత్తుముగా విసుగుగుట్లు వేయడముకన్న స్థైర్యము ఉంటే విశ్వాసరాహిత్య తీర్మానమే తేవచ్చునని, ఇటువంటి తీర్మానానికి అవకాశంలేదని ముఖ్యమంత్రి సన్నిహితులు చెబుతున్నారు. ఒకవంక నోటీసులంటూమంత్రిపదవులకు చేరమాజే పద్ధతి గూడాసమంజసముగాదని ముఖ్యమంత్రి అంతరంగికులువాదిస్తున్నారుఐక్యసంఘటన వారిలోగూడా ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ కూడదు అనేవారు కొందరు, విస్తరణ జరిగితే తమకు తగిన ప్రాతినిధ్యము రావాలని కొందరు, ఎవరికి వచ్చినవావారువారిని చేరనివ్వాలని కొందరుఅభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి మొదటి వారములో పార్లమెంటరీబోర్డు సమావేశమైనప్పుడు రాష్ట్ర అవసరాల దృష్ట్యా, పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా, విస్తరణ అవసరమని ముఖ్యమంత్రి చేసిన అభ్యర్థనపై అధిష్ఠాన వర్గము ఒక నిర్ణయము చేస్తుంది.

ప్రభుత్వరంగంలో చిన్నకార్లు తయారీ

ఏప్రిల్‌లో పరిశీలన సంఘం నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 18 : ప్రభుత్వరంగంలో చిన్న కార్లు తయారీ విషయం పరిశీలిస్తున్న పాండే సంఘం ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక నందజేస్తుందని తెలిసింది.

పాండే సంఘానికి చాలా ప్రతిపాదనలు వచ్చాయి. విదేశాలనుండివచ్చే ప్రతిపాదన తీసుకునే కాల పరిమితిని ఈనెలాఖరువరకు పెంచినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు అందిన ప్రతిపాదనలబట్టి చూస్తే ఫ్యాక్టరీవద్ద ధర రు. 5 వేలకు చిన్నకారు తయారు చేయటం సాధ్యమని తెలుస్తున్నది.

1963 లో ప్రభుత్వరంగంలో చిన్నకార్లు తయారవటానికి మంచి అవకాశాలున్నవని అధికారవర్గాలవారు తెల్పారు. ముఖ్యంగా చౌక ధర కార్లను తయారు చేసేందుకై ఆటోమొబైల్స్ అనుషంగిక పరిశ్రమల అభివృద్ధిపరచే విషయం కూడా పాండే సంఘం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది. ఈ అనుషంగిక పరిశ్రమల్లో తయారయిన వస్తువుల ధర ఆటోమొబైల్స్ ధర నిర్ణయానికి ముఖ్యము. ఆటోమొబైల్ బండ్ల, విడి భాగాల ధరలు ప్రస్తుతము చాలా ఎక్కువగా వున్నవని భావించారు. ఆటోమొబైల్ విడి భాగాల ధరలు తగ్గించేందుకై అనుషంగిక పరిశ్రమలను అభివృద్ధి పరచేందుకుగల మార్గాలను పాండే సంఘం పరిశీలిస్తున్నది.

రాజకీయ బంధాలు లేని వ్యవసాయదారుల సంస్థలు

ఆంధ్ర రాజకీయ పరిణామాలు

శ్రీ గోపాలరెడ్డి వ్యాఖ్య

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జనవరి 19 : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను గురించి ఏమీ చెప్పకుండా వుండడం మంచిదనే అభిప్రాయాన్ని కేంద్ర రెవెన్యూ, పౌరవ్యవహారాలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిచ్చిట వ్యక్తం చేశారు.

ఆంధ్రపత్రిక విలేఖరి వారిని కలుసుకొనగా ఆయన ఇలా అన్నారు:

"మీ పత్రికలో అన్నీ చదివాను. ఇచ్చిన ప్రకటనలు చాలవా? వాటివల్ల సమాధానపడలేదు. ఇంకేమైనా ఇచ్చినా విపరీతించినవే కాని ఫలితం శూన్యం. నా ప్రకటనవల్ల ఫలితం అంతగా వుంటుందనుకోను. ఈ విషయం ఏమీ చెప్పకుండా వుండడం మంచిదనుకున్నాను. అయితే త్వరలోనే అందరూ కూడి సమాధానపడి, ఐక్యంగా పని చేసుకోగలిగితే సంతోషించేవాళ్లల్లో నేను ఒకడిని."

శ్రీ గోపాలరెడ్డి ఇక్కడికి సమీపంలోని నిడదవోలూరులో పశువైద్య కేంద్రం ప్రారంభించడానికి వెళ్లారు.

ఢిల్లీలో పెద్ద ప్రేలుడు

న్యూఢిల్లీ, జనవరి 18: ఢిల్లీలో 'కానాట్' అనే స్థలంలో నేటి సాయంత్రం పెద్ద ప్రేలుడు సంభవించింది. గత పక్షం దినాల్లో రాజధానిలో ప్రేలుడు సంభవించటం యిది ఏడవసారి. కానాట్ లోనే 3 ప్రేలుడ్లు జరిగాయి. మొదటి 4 ప్రేలుడులు జరిపినవారి అంతు తెలిపినవారికి రు 2500 బహుమతి యిస్తామని ఢిల్లీ పోలీసులు నేడు ప్రకటించారు.

ఎలిజబెత్ రాణి

బెంగుళూరు కార్యక్రమం

బెంగుళూరు, జనవరి 18: బ్రిటిష్ రాణి ఎలిజబెత్ ఫిబ్రవరి 21 న మద్రాసు నుంచి బెంగుళూరు విస్తారని తుది కార్యక్రమాన్ని బట్టి తెలుస్తున్నది.

బెంగుళూరులోని నందిహిల్స్‌లో వుంటారు. ప్రఖ్యాతి నేర్పరులైన స్త్రీలచేతి నడుపబడే మైసూరు చేతి పనుల కళాకేంద్రాన్ని రాణి సందర్శిస్తారు. ఉద్యానవన పెంపక సంస్థవారి ప్రదర్శనాన్ని, ప్రఖ్యాతి గాంచిన బెంగుళూరు పూలు, పళ్ళు, కూరగాయల ప్రదర్శనాన్నిడాడా రాణి చూస్తారు. బెంగుళూరు రాజభవనంలో గవర్నరు యిచ్చేవిందులో పాల్గొంటారు.

ఫిబ్రవరి 23 న ఎలిజబెత్ రాణి బెంగుళూరునుంచి బొంబాయి వెడతారు.

ఆసియా ఆఫ్రికా దేశాలకు ముఖ్యమని రాష్ట్రపతి సూచన: సమావేశ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 18: వ్యవసాయదారుల శ్రేయస్సు, ఉత్పత్తి హెచ్చింపు, లక్ష్యాలుగా పెట్టుకుని రాజకీయాలకు, ముఠాలకు చెందకుండా, పనిచేయగల సర్వసంస్థలు ఆసియా-ఆఫ్రికా దేశాలలో ఏర్పడాలని రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ నేడు సూచించారు.

భారత్ కృషక్ సమాజ్ అధ్యర్యాన గ్రామీణ పునర్నిర్మాణంగురించి జరుగుతున్న మొదటి ఆసియా-ఆఫ్రికా మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు:

"ఇటువంటి సంస్థలు ఆయాదేశాల ఆర్థిక సోపానంకు బాగా దోహదమిస్తాయి. ఆస్ట్రేలియా, అమెరికా, యూరప్ దేశాలలో బాగా స్థిరంగా, బలంగా, పాతుకున్న వ్యవసాయదారుల సంస్థలు వ్యవసాయం గురించి ఎంతో కృషి చేశాయి. ఆసియా-ఆఫ్రికా దేశాలలో ఇంకా ఈ ఉద్యమం వ్యాపి నెందాల్సి వున్నది."

"ఈ మహాసభలో పాల్గొనే దేశాల సమస్యలు ఇంచుమించు ఒకేవిధంగా వుంటాయి. ఈ దేశాలలో చాలా భాగం ఇటీవలే రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాయి."

"భారతదేశంలో వ్యవసాయం ఎంతో వెనుకబడి వున్నది. పంట అనేక చోట్ల చాలా తక్కువగా వుంటోంది. వ్యవసాయదారులు పేదలు, పైగా బాగా చదువుకున్నవారూ కారు. భూమిపిస్తు విధానాలు పురాతనమైనవి. సంస్కరణలు అవసరం. చాలాచోట్ల కమతాలు మరీ చిన్నవి. కుటుంబపోషణకే చాలవు. ఇక పొలాలు ఏం బాగుచేసుకోగలరు? సహకారోద్యమం బలహీనంగా వున్నది. క్రమంగా పైకొస్తోంది. ఇంతకూ దీని ఫలితం ఏమిటి? ఆకలి, అరాకలి, బలమైన ఆహారం తినలేక పోవటం, మొదలైన దుస్థితుల నుంచి మన ప్రజలకు విముక్తి కలిగించాలన్న సమస్య మనల నెదుర్కొన్నది."

ఈ మహాసభలు 8 రోజులపాటు జరుగుతాయి. 22 దేశాలు పాల్గొంటున్నాయి. భూసంస్కరణలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతుల పాత్రి, సహకారం, మెదలైన అంశాలు చర్చిస్తారు. 100 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. నేటి సమావేశానికి శ్రీ నెహ్రూ కూడా వచ్చారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జపాన్ రాయబారి శ్రీ షిరోషి వానుమాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను గ్రామీణులు బాగా అర్థం చేసుకునేట్లు మాత్రమే గాక వారి సహకారం, స్వయం కృషికూడా లభించేట్లు చూడాలన్నారు. మహాసభి లక్ష్యాలు వివరించారు.

కొత్త అధ్యక్షుడు కెన్నడీ ముందువున్న మహాసమస్య

కమ్యూనిస్టుకూటమి మొండి, బేసబబు వైఖరేనని ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 18 : కమ్యూనిస్టుకూటమి మొండి, బేసబబు వైఖరేతమతర్వాత అధ్యక్షపదవిని వహించబోతున్న శ్రీ జాన్ కెన్నడీ ముందున్న మహాసమస్య అని శ్రీ ఐసెన్‌హోవర్ ఇవ్వాళ అన్నారు.

స్వతంత్ర ప్రపంచం ఈనాడు ఎదుర్కొంటున్న చిక్కులన్నింటికీ ఈ వైఖరే మూలకారణమనీ, శక్తివంతంగా, దృఢంగా వ్యవహరిస్తూ, సమయానుకూలంగా రాజీధోరణి చూపటంద్వారానే శ్రీ కెన్నడీ ఈ సమస్యను సంబాళించుకోగలరనీ కూడా శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

అధ్యక్షుడుగా ఆఖరిసారి పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ శ్రీ ఐసెన్‌హోవర్ ఇంకా ఇట్లా అన్నారు:

నా హయాంలో నాకు చాలా ఆశాభంగం కలిగించింది. శాంతినీ, ధర్మాన్నీ రూపుమేరలకు తీసుకు రావటానికి ఇంకా ఎక్కువ కృషి చేయలేకపోవటం. నాకు ఆశాభంగం కలిగించిన ఇంకొక విషయం మేమిటంటే అధ్యక్ష ఎన్నికలో నేను బలపరిచిన శ్రీ నిక్సన్ ఓడిపోయి శ్రీ కెన్నడీ గెలుపొందటం.

నా హయాములో బాధించిన ఘన విశేషం యుద్ధాన్ని నివారించటం.

పాశ్చాత్య దేశాల ప్రతికక్షులు ఉదజనిబాంబును తయారుచేయటం తెలుసుకొన్నారు. అపారమైన అణ్వాయుధాగారాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. కొరియా యుద్ధిపు గోడల్లో అది విస్తృతమయ్యే ప్రమాదం నిరంతరంగా వుంటూ వచ్చింది. నాపరిపాలన మొదటి నాలు గేండ్లలో చైనా కమ్యూనిస్టులు యుద్ధం తెచ్చి పెడితేమని నిత్యం బెదిరించుకూ వుండేవారు. బెదిరించటమే కాదు. పలుసార్లు అందుకు సన్నాహపడ్డారుకూడాను. రష్యన్లు వారికి మద్దతు పలుకుతూ వుండేవారు.

నా పరిపాలన పరిస్థితిని బాగా అవగాహన చేసుకొని, దృఢంగా, వ్యవహరించి, అపాయాలను ఎదుర్కొనటానికి ఆయత్తతను చూపటంవల్ల వారి బెదిరింపులు నిజంకాకుండా నివారించ గలిగింది. మేము దౌర్బల్యం చూపినట్లయితే నిజంగా యుద్ధం వచ్చి వుండేదే. అందుచేత యుద్ధంలేకుండా నివారించగలగటం మేము చేసిన విశేషం. అయితే నిరాయుధీకరణ విషయంలో నిర్మాణాత్మకమూ ఖచ్చితమూ అయిన దేమీ సాధించలేకపోవటం ఆశాభంగాన్నే కలిగించింది.

లావోస్ గురించి మాట్లాడుతూ శ్రీ ఐసెన్‌హోవర్ ఇట్లాఅన్నారు: అక్కడి చిక్కులకు కారణం కమ్యూనిస్టులే. విమోచన యుద్ధాలను బలపరిచాలని శ్రీ కృశ్చేవ్ నిన్నకూడా అన్నారు. అది వారి కృతనిశ్చయం. నిజానికి అవి చట్టబద్ధమైన ప్రభుత్వాలపై కమ్యూనిస్టు శక్తులు చేస్తున్న తిరుగుబాట్లు అమెరికా ఎప్పుడూకూడా, సమితి సంకటాలకు పనుసరించి, చట్టబద్ధమైన ప్రభుత్వాలను బలపర్చటానికే ప్రయత్నించింది.

లావోస్‌లో ఇప్పుడు పౌనఓమ్ ప్రభుత్వాన్ని రష్యాకనక గుర్తించేటట్లయితే, అంతర్జాతీయ అత్యాయిక సంఘాన్ని తిరిగి ఏర్పాటు చేయటానికి హాయి కోరి అవుతుంది.

కాంబోడియా సూచించిన 14 రాజ్యాల సమావేశాన్ని అమెరికా తిరస్కరించినట్లేనా? అని అడగగా అధ్యక్షుడు ఇట్లా అన్నారు: అది మంచి వుద్దేశమేనని నలుగురూ అనుకొనినదే సమావేశానికి ఒప్పుకొని లాభంలేదు.

గాఢమైన దేశభక్తుడు - సాహసోపేత మార్గదర్శి!

సంపూర్ణ పరాజయముంతో నిండియున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమా చరిత్రలో గోల్డెన్ టొబాకో కంపెనీయొక్క వృద్ధి దానిలివృద్ధి ఒక రజత గీటు నొనంగినది. గంభీర భావనంతో ప్రేరేపించబడి, స్వదేశీ పొగాకు పరిశ్రమా అవసరాలమంతో ఆకర్షించబడి, జాతీయోద్యోగాధిక్యతకు పట్టరైనట్టి - కీర్తి శేషులైన పేట్ నర్సీ మోంజీ— సాహసోపేత భారతీయ మార్గదర్శి— 1930 లో ది గోల్డెన్ టొబాకో కంపెనీని స్థాపించారు.

ఈ మార్గదర్శి జాతి, జాతీయకమైనది గాదు. తన నావేశంతో యున్న శ్రమ, దమన, అశ్రు బిందువులకు జంకక ఆయన దిగ్విజయమునకు పాటు పడ్డారు. విశ్వం దేహంగా ఆయన దృఢమైన సూక్ష్మబుద్ధి, పొరవరని తీర్మానము, ఆయనను ఉచితస్థానమునందు నిలిపినవి. ఈనాడు, ది గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ — భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ — ఈ సాహసోపేత మేధావియొక్క మార్గదర్శక ఆదివిపేశమునకు స్థిరమైన స్మారకచిహ్నమై యున్నది.

కీర్తి శేషులైన పేట్ నర్సీ మోంజీ

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి కార్యాలయములు కర్మాగారమున్ను 1944 జనవరి 19 తేదీన విగతజీవులైనట్టి ఈ స్థాపకుని గౌరవచిహ్నంగా ఈ రోజున మూయబడియుండును.
GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD
ప్రకటన కర్త :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT. 51 TEL Greens' Advtg.

ప్రధాని నెహ్రూతో సంత్ ఫతేసింగ్ సంప్రతింపులు

అకాలీదళం సలహా మండలి ఏర్పాటు: పాల్గొనేది లేనిదీ చెప్పలేనని తారాసింగ్

న్యూఢిల్లీ, జనవరి 18:— ప్రధాని నెహ్రూ, శ్రీ సంత్ ఫతేసింగ్ (శిరోమణి అకాలీదళ సీనియర్ ఉపాధ్యక్షుడు)ల మధ్య జరిగే ప్రారంభచర్చలో పాల్గొంటానని దృఢంగా చెప్పజాలను. ఎప్పుడు సంప్రతింపులు జరిగేది నాకు తెలియదు అని అకాలీదళ అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ నేడిక్కడచెప్పారు.

సంప్రతింపుల్లో శ్రీ ఫతేసింగ్‌కు సహాయంగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారా? అని అడుగగా, "సలహా సంఘ సభ్యులను అకాలీదల్ కార్యవర్గము నిర్ణయించలేదు. ఆ సంఘంలో నేను ఉండేది, లేనిది తెలియదు" అన్నారు.

ఢిల్లీ అకాలీదళం రద్దయి, తిరిగి ఏర్పాటైన విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, "అకాలీదళ్‌ను రద్దు చేయటానికికాని, తిరిగిఏర్పాటు చేయటానికికాని ఆ విభాగపు (యూనిట్) అధ్యక్షునికి అధికారాలేవు. నా అధికారాలు అకాలీదళ్ కార్యవర్గానికి మాత్రమే ఉన్నవి. నేను శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుణ్ణే. కాని అకాలీదళ్‌ను రద్దుచేసేందుకు నాకు అధికారంలేదు" అన్నారు.

స్వంతఖర్చుమీద మాస్టర్ తారాసింగ్ గత రాత్రి ఢిల్లీకు వచ్చారు. కేంద్ర సమాచార శాఖామంత్రి డా. కేస్కర్‌ను కలుసుకొన్నారు. రేపు అప్పుగారిని వెళ్ళాలని భావించారు.

అగ్నిపర్వతం పేలుడు

మోరిస్బీ తీరము, జనవరి 18: రెండు సంవత్సరాల నుంచి అణగివున్న లాంగిలా పల్కనో అనే పర్వతం వొక్కసారి బద్దలయ్యింది. ఇది తూర్పు న్యూగినీకు కొద్ది దూరంలో న్యూబ్రిటిష్ దీవుల దక్షిణ సరిహద్దు చివర వున్నది.

5,000 అడుగుల మేర ఆకాశం పొగలతో నిండిపోయింది. 4 మైళ్ళ మేరవున్న కొబ్బరి తోటలన్నీ కాలి బూడిదయిపోయాయి.

మోరస్బీ తీరానికి 100 మైళ్ళ వున్న లామింగ్టన్ అనే పర్వతం పక్కన క్రితం బద్దలయి, 2000 మంది ప్రాణాలు పోయాయి.

సంక్రాంతి ఊరేగింపు తగాదాలో ఒకరి హత్య

రాజమండ్రిలో మంగురి అరెస్టు

[స్వకీయ విలేఖరి]

రాజమండ్రి, జనవరి 18:— నుకరసంక్రాంతినాటి భజన ఊరేగింపులో వచ్చిన పేచీకారణంగా జరిగిన కొట్లాటలో మొల్లి అప్పలస్వామి అనే అతను మరణించాడు. పట్టణం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పాలకోడేటి శ్రీరామశర్మ ఈ కేసును దర్యాప్తుచేస్తున్నారు.

ఈ సందర్భంలో మొల్లి అప్పలస్వామి, కీశలు పెంటయ్య, కోలా అప్పలస్వామి అనేవారిని అరెస్టుచేశారు.



జిల్లా పరిషత్తు, విశాఖపట్నం

విశాఖపట్నం జిల్లాపరిషత్తు అధికారములోనున్న ప్రాంతములలో పనిచేయుటకు ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు 31-1-61 తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హతలు గలవారు పిలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో డిస్ట్రిక్టు సెలక్షను కమిటీయందు ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధపడి యుండవలెను. ఎన్నుకోడిన అభ్యర్థులు అవసరమైనచో శిక్షణ పొందవలెను. దరఖాస్తులు సాదా కాగితముమీద యీ క్రింది వివరములతో పంపవలెను.

1. దరఖాస్తుదారుని పేరు.
2. తండ్రి పేరు.
3. ప్రస్తుతపు అడ్రసు.
4. నికరమైన అడ్రసు.
5. పుట్టిన తేదీ.
6. విద్యార్హతలు.
7. గడచిన 5 ఏండ్లలో అభ్యర్థి ఒక ఏడాదికంటె హెచ్చుగా నుండిన ప్రదేశము, అడ్రసు.
8. ఇంతవరకు ఉద్యోగము చేసియుండినయెడల ఆ వివరములు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను క్రింది సంతకముదారునకు అడ్రసుచేస్తూ, కవరు పైభాగమున ".....గా యెన్నుకొనబడుటకు దరఖాస్తు" అని వ్రాయవలెను. యోగ్యతా పత్రములకు, కాపీలు మాత్రమే అటెస్టు చేయించి పంపవలెను. అర్హతలు, వయోపరిమితి, షరతులు, నిబంధనలు ప్రతి ఉద్యోగమునకు యెదురుగా వివరింపబడినవి.

"విశాఖపట్నం జిల్లాపరిషత్తు ఫండు"నకు ప్రతి దరఖాస్తుదారు రు. 5/- (అయిదు రూపాయలు) రుసుము చెల్లించవలెను. సదరు రుసుము విశాఖజిల్లాలోని ఏ ప్రభుత్వ ఖజానాలోనైనా చెల్లించి, సదరు చలానా జతపర్చడము కాని లేక మనియార్డరు ద్వారాగాని లేక ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారాగాని కూడా రుసుము పంపవచ్చును. యితర జిల్లాలలోని ప్రభుత్వ ఖజానాలలో చెల్లించి పంపిన చలానాలు అంగీకరింపబడవు. షెడ్యూల్డు కులములు, లేక షెడ్యూలు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లించ నక్కరలేదు. పై తెరగతులకు చెందిన అభ్యర్థులకు 5 ఏండ్లవరకు సడలింపబడును. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, లేక వెనుకబడిన జాతులకు చెందినవారమని తెలుపుకొను అభ్యర్థులు ఇందుకు సంబంధించిన సర్టిఫికేటు తాలూకా తహసీలుదారు వద్దనుండి పొంది దరఖాస్తులకు జతపరుచవలెను. పైన తెలిపిన విధముగా పంపని దరఖాస్తులు ఆలోచనకు తీసికొనబడవు.

ఉద్యోగం పేరు	జీతం స్కేలు	పోస్టుల సుమారు సంఖ్య	వయో పరిమితి	కనీస విద్యార్హతలు వగైరా
1. టైపిస్టులు (ఇంగ్లీషు)	50-3-92-4-120	(10)	18-25 సంవత్సరముల మధ్య	ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణత మరియు టైపురైటింగు హయ్యరు (ఇంగ్లీషు) లో ఉత్తీర్ణత.
2. మెడికలు ఆఫీసర్లు	180-7½-210-10-290-15-350	(8)	27	ఎల్. ఎమ్. పి. లేక జి. సి. ఐ. ఎ. ఎమ్.
3. —do—	150-7½-210-10-250	(3)	27	ఎల్. ఐ. ఎమ్.
4. కాంపౌండర్లు	50-3-92-4-100	(10)	18-30 సంవత్సరముల మధ్య	కాంపౌండర్ల ట్రెయినింగు (మోడరన్ మెడిసిన్) లో ఉత్తీర్ణత.
5. మెటర్నిటీ అసిస్టెంట్లు	41-2-61-3-85	(5)	వివాహ మయినవారు లేక విడిచిపెట్టబడినవారు 30 సంవత్సరాలు వివాహము కానివారు 18 సంవత్సరముల నుండి 25 సంవత్సరాలు పుండుండవలెను.	మిడ్‌వైఫరీ ట్రైనింగులో ఉత్తీర్ణత. రిజిస్ట్రేషను సర్టిఫికేటు కూడా పొంది యుండవలెను.
6. జీపు డ్రైవర్లు	41.2 65	(10)	30 సంవత్సరాలు	డ్రైవరు లైసెన్సు.
7. హెల్త్ అసిస్టెంట్లు	50-2-64-3-85	(10)	30 సంవత్సరాలు ఎక్కువ కూడదు.	డి. పి. హెచ్. గారిచ్చిన సానిటరీ ఇన్‌స్పెక్టరు సర్టిఫికేటు పొంది యుండవలెను.
8. మాన్యుయల్ ట్రైనింగు ఇన్‌స్ట్రక్టర్లు-వీవింగు		(10)	17 సంవత్సరాలు తక్కువ కాక 25 సంవత్సరాలు ఎక్కువ కాక	III వ ఫారము లేక 8 వ తరగతి మరియు నేతలో హయ్యరుగ్రేడు టి. టి. సి.
9. —do— వుడ్ వర్కు		(2)	—do—	ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తి మరియు సైదాపేట టీచరు ట్రెయినింగు సర్టిఫికేటు.
10. డ్రాయింగు మాస్టర్లు	45-2-55-3-100-4-120	(10)	17 సంవత్సరాలు తక్కువ కాక 25 సంవత్సరాలు ఎక్కువ కాక	ఫ్రీ హాండు అవుట్ లైన్ మోడల్ డ్రాయింగు, హయ్యరుగ్రేడు మరియు టి. టి. సి.
11. బి. యి. డి. అసిస్టెంట్లు సైన్సు	90-4-110-5-155-7½-200	(10)	17 సంవత్సరాలు తక్కువ కాక 25 సంవత్సరాలు ఎక్కువ కాక	బి. యస్. సి. లేక బి. ఎ. ఫిజిక్సు లేక కెమిస్ట్రీ మరియు బి. ఇడి.
12. —do— మాథమెటిక్స్	—do—	(10)	—do—	బి. ఎ. లేక బి. యస్. సి. లెక్కలు మెయిను మరియు బి. ఇడి.
13. హిందీపండితులు	45-2-85	(10)	—do—	ఇంగ్లీషులో 8 వ తరగతి లేక 8 వ ఫారము రాష్ట్రభాషా ప్రవీణ మరియు ప్రచారక డిప్లొమా.
14. ఫిజికల్ ట్రయినింగు ఇన్‌స్ట్రక్టర్లు (డిల్లుమాస్టర్లు)	45-2-55-3-100-4-120	(10)	—do—	హయ్యరుగ్రేడులో ఫిజికల్ ఎడ్యుకేషను శిక్షణ కలవారికి ప్రాధాన్యమియ్యబడును.
15. గ్రేడు II తెలుగు పండితులు	45-2-85	(30)	—do—	పండిత ట్రెయినింగులో భాషాప్రవీణ.
16. ఉపాధ్యాయులు ఎలిమెంటరీ	30-1-42-2-60	(180)	17 సంవత్సరాలు తక్కువ కాక 30 సంవత్సరాలు ఎక్కువ కాక	హయ్యరుగ్రేడు ట్రెయినింగు.
17. ఉపాధ్యాయులు సెకండరీ/సీనియర్ బేసిక్	45-2-55-3-100-4-120	(70)	—do—	ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉత్తీర్ణత మరియు సెకండరీగ్రేడు ట్రెయినింగు/సీనియర్ బేసిక్ ట్రెయినింగు. వీవింగులో లోయర్ గ్రేడ్ టి. టి. సి. అయి వుండవలెను.
18. స్కౌట్ నేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు-వీవింగు	30-1-45	(5)	—do—	కనీసము హిందీ రాష్ట్రభాషా పరీక్షలో ఉత్తీర్ణత.
19. పార్టు టైము హిందీ పండితులు	30 రూ॥ మాత్రము	(5)	—do—	ఇంపర్టియల్ ట్రైనింగు ఇన్‌స్టిట్యూట్ వారిచ్చిన సర్టిఫికేటు మరియు సర్టిఫికేటు పొందిన తరువాత 5 సం॥ అనుభవము పొంది యుండవలెను. ఇంగ్లీషు, తెలుగు చదువను, వ్రాయను నేర్చి యుండవలెను. కరస్పాండు చేయుట తెలిసియుండవలెను.
20. కామన్ ఫెసిలిటీ సెంటర్లలో డిమాన్‌స్ట్రేటర్లు	85-3-100-4-120	(5)	—do—	నిర్దిష్టమైన పరీక్షలలో సర్టిఫికేటు మరియు సర్టిఫికేటు పొందిన తరువాత 2 సం॥ అనుభవము, ఇంగ్లీషు, తెలుగు చదువను, వ్రాయను నేర్చియుండవలెను.
21. కామన్ ఫెసిలిటీ సెంటర్లలో మేస్త్రీలు	50-2-64-3-85	(11)	—do—	నిర్దిష్టమైన పరీక్షలలో సర్టిఫికేటు మరియు సర్టిఫికేటు పొందిన తరువాత 2 సం॥ అనుభవము, ఇంగ్లీషు, తెలుగు చదువను, వ్రాయను నేర్చియుండవలెను.
22. కామన్ ఫెసిలిటీ సెంటర్లలో ఇన్‌స్ట్రక్టర్లు (పుగుపూలు)	50-2-64-3-85	(11)	—do—	నిర్దిష్టమైన పరీక్షలలో సర్టిఫికేటు మరియు సర్టిఫికేటు పొందిన తరువాత 2 సం॥ అనుభవము, ఇంగ్లీషు, తెలుగు చదువను వ్రాయను నేర్చియుండవలెను.
23. —do— (స్త్రీలు)	50-2-64-3-85	(19)	—do—	—do—
24. ఇటుక తయారిలో మాస్టర్ పాటర్	—do—	(2)	—do—	—do—
25. కమ్మరము, వడ్రంగము శిక్షణ కేంద్రములలో ఇన్‌స్ట్రక్టర్లు	100-5-150	(1)	—do—	—do—
26 కళాశాల లెవల్ వర్కర్లు	50-3-92-4-120	(50)	18 సంవత్సరాలు పైన 30 సంవత్సరాలు లోపు మిలిటరీలో పనిచేసినవారు తమ మిలిటరీ సర్వీసును మరియు 3 సంవత్సరాలను వయోపరిమితి నుండి తగ్గించుకోవచ్చును. పూర్వము రూరల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో గ్రామ సేవకులుగా పనిచేసిన గ్రామ సేవకులకు వయోపరిమితి వర్తించదు.	యూనివర్సిటీ చదువులకు యోగ్యత కలిగి యుండాలి S.S.L.C. లో ఉత్తీర్ణత కలిగి యుండవలెను. లేక జనరల్ రూల్సు షెడ్యూలులో నిర్ణయించిన కనీస విద్యార్హత కలిగి యుండవలెను. లేక పూర్వపు రూరల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో గ్రామ సేవకులుగా పనిచేసి యుండవలెను.
27. గ్రామ సేవికలు (స్త్రీలు మాత్రమే)	—do—	(80)	18 సంవత్సరాలు పైన 35 సంవత్సరాలు లోపు	యూనివర్సిటీ చదువులకు అర్హత కలిగి యుండాలి ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉత్తీర్ణత కలిగి యుండవలెను. లేక జనరల్ రూల్సుకు షెడ్యూలులో నిర్ణయించిన కనీస విద్యార్హత కలిగియుండవలెను. ఇట్టి యోగ్యతలు కలవారు లేనిచో 8 వ ఫారంలో ఉత్తీర్ణత పొంది, మరియు హోండ్రెక్రాఫ్టులలో శిక్షణ పొందినవారు ఆలోచింపబడుదురు. 2. ఆరోగ్యము కొరకుండి గ్రామజీవితము, గ్రామ పరిస్థితులలో అనుభవము వుండవలెను.

(ప్రక్క కాలం చూడుడు)



మద్రాసులో నాల్గవ టెస్టు; మూడవరోజు ఆట; చిత్రంలో సి. బోర్డే, పోలీ ఉమ్రిగర్‌లు ఆట ముగిసినతర్వాత పెవిలియన్‌కు తిరిగి వస్తున్నారు.

క్రీడారంగం

అజీజ్ కెప్టెన్‌గా సంతోష్ ట్రోఫీకి ఆంధ్రప్రదేశ్ జట్టు

కాలికట్టులో టూర్నమెంటుకు 9 మంది రిఫరీలు నిర్ణయం

హైదరాబాదు, జనవరి 17: జనవరి 21 నుంచి కాలికట్టులో జరిగే సంతోష్ ట్రోఫీ నేషనల్ ఫుట్‌బాల్ టూర్నమెంట్లలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ జట్టును నిర్ణయించారు. ఈ జట్టుకు అజీజ్ కెప్టెన్‌గా పనిచేస్తారు.

ఈజట్టులో అజీజ్ గాక, ఇంకా సలీం, ఆజాద్, నైయీం, కృష్ణన్‌రాజ్, యూసఫ్‌ఖాన్ సాలి (జూనియర్), అఫ్‌జల్, సెగామని, యూసఫ్, హమీద్, హకీం, షికర్, లోకనాథన్, ఇయ్యూన్, రంగయ్య ఉన్నారు.

సంతకాయలుగా ఎడ్వర్డ్, గౌస్, అబ్దుల్లా, అన్వారి, నర్, మూర్తి, అహ్మద్‌లను వేశారు.

ఆంధ్రప్రదేశ్ జట్టుకు మేనేజరుగా మొహమ్మద్ కరీముద్దీన్ పనిచేశారు.

ఈ ఆటలను నిర్వహించడానికి 9 మంది రిఫరీలను నిర్ణయించి అఖిలభారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ రిఫరీస్‌బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ సి. బి. చటర్జీ నేడు తెలియజేశారు. ఈ రిఫరీలు ఈనెల 20 కల్లా కాలికట్టు చేరుకుంటారు.

రిఫరీలు: ప్రాతుల్ చక్రవర్తి, ప్రభాత్ అరుణ్ మోహన్ (పశ్చిమ బెంగాల్), జె. పి. టాఎ. ఎస్. జయరామన్ (బొంబాయి), ఎస్. కె. భట్టాచార్జీ, కె. సి. కక్కర్ (ఢిల్లీ), టి. ఎం. రావన్ (మైసూరు), మేజర్ డి. సిన్హా, పులిన్‌దాస్ (అస్సాం).

1961 అఖిలభారత బాడ్మింటన్ టూర్నమెంట్లు

తుంగభద్ర ప్రాజెక్టు క్లబ్బుచే నిర్వహణ

టి. బి. డాం, జనవరి 18— ఫిబ్రవరి 9 మొదలు 13 దాకా తుంగభద్ర ప్రాజెక్టు బాడ్మింటన్ క్లబ్బువారు అఖిలభారత స్థాయిని బాడ్మింటన్‌పోటీలు నిర్వహించదలచారు కొన్నారు.

పోటీలలో వెళ్లినవారికి వెండికప్పులు బహుమతులుగా ఇస్తారు. విన్నర్సుకు బంగారు పతకాలు, రన్నర్సుకు వెండి పతకాలు వున్నాయి. టీము కప్పులు బహుమతి ఏర్పాట్లు కూడా చేస్తున్నారు..

ఈ టోర్నమెంటులో అందరూ పాల్గొనవచ్చును. పైపును, డబుల్సు, ఆటల పోటీలు మాత్రమే జరుగుతాయి. ఆటలన్నీ తుంగభద్ర డాము స్థలము వద్ద ఉన్న గ్రౌండ్సులోనే ఏర్పాటు చేస్తారు.

ఈ ఆటలలో పాల్గొనదలచినవారు టోర్నమెంటు కార్యదర్శికి ఎంట్రెంపన్సు రుసుము, పైపునుకు టీము 1 కి రు. 10 లు, జనవరి 21 లోగా డబుల్సుకు రు. 5 లు పంపుకోవాలి.

టోర్నమెంటు కమిటీలో శ్రీ జి. ఎస్. పథక్ (టి. బి. బోర్డు కార్యదర్శి), శ్రీ కె. వరదాచార్యులు (సూపరింటెండింగ్ ఇంజనీరు), శ్రీ డి. పున్నయ్య, శ్రీ జి. ఎం. కృష్ణమూర్తి (సూపరింటెండింగ్ ఇంజనీరు), శ్రీ ఉమాపతి (సూపరింటెండింగ్ ఇంజనీరు), శ్రీ ఎస్. వి. ఎస్. ఎస్. ఎస్. సోమయాజులు, శ్రీ వై. ఆదినారాయణశాస్త్రి, శ్రీ జె. ఎస్. రెడ్డి, శ్రీ బి. రామలింగం, శ్రీ ఎస్. చక్రపాణిరావు, శ్రీయుతులు బి. వి. చెన్నరాజ ఉర్సు, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు), డి. ఎస్. ఎస్. మూర్తి, కె. గుండురావు, పి. ఆర్. గోపాలకృష్ణారెడ్డి, ఎస్. బన్నన్న, ఎ. బి. రామానంద్, ఎస్. కె. హనుమంతరెడ్డి, బి. సుబ్రహ్మణ్యం, కె. కృష్ణమూర్తి, వి. మాధవరావు, జి. కె. చెన్నరాజ ఉర్సు, కె. వెంకటరెడ్డి, పి. ఎం. బసవరాజ, ఎ. లక్ష్మణరావు, ఎస్. వి. ఎస్. జె. వి. రామచంద్రరావు, ఎస్. పుట్టయ్య, సి. కె. నారాయణస్వామి, ఎం. వి. బి. బి. శంకరరావు, బి. సూరాన్, బి. ఎస్. వి. రెడ్డి, టి. భక్తవత్సలు, ఎస్. సి హెచ్. జోగారావు, ఎం. ప్రభుదాస్, ఎస్. ఆర్. సుబ్రహ్మణ్యంలు వున్నారు.

ఫీల్డు డాక్టర్లుగా శ్రీ ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ కె. రామారావులు పనిచేస్తారు.

ఫీల్డు ఇంజనీర్లుగా శ్రీ డి. ఎస్. ఎస్. రాజు, శ్రీ డబ్ల్యు. ఎస్. వెంకోబారావు, శ్రీ సి. తిమ్మయ్యసెట్టి, పనిచేస్తారు.

సన్మాన సంఘంలో శ్రీ ఎ. నాగభూషణం (అసిస్టెంటు ఇంజనీరు) శ్రీ జి. మహేంద్రప్ప, శ్రీ పి. రామయ్య, శ్రీ గోపాలకృష్ణన్, శ్రీ ఆర్. వి. ఎస్. శ్రీరామమూర్తులు ఉన్నారు.

ఈ టోర్నమెంట్లను గురించిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ, టూర్నమెంటు కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. ఎస్. ఎస్. సోమయాజులు, (టి. బి. పి. బాడ్మింటన్ క్లబ్బు, తుంగభద్ర డాం, హాస్టేటు, బళ్లారి) లో జతపరచవలసి ఉంటుంది.

సిడ్నీ టెస్టులో వెస్ట్ ఇండీస్ గెలుపు

సిడ్నీ, జనవరి 18: ఆస్ట్రేలియా వెస్ట్ ఇండీస్‌ల మధ్య సాగిన మూడవ క్రికెట్ టెస్టులో వెస్ట్‌ఇండీస్ జట్టు, ఆస్ట్రేలియా జట్టును 222 పరుగుల తేడాతో వోడించి వేసింది. ఇంతవరకు జరిగిన రెండు టెస్టులలోను ఒక టెస్టు సమ ఉజ్జీగా అంతం అయింది. ఇంకో టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది.

నేటి ఆటలో గిల్బి 5 ఆస్ట్రేలియన్ వికెట్లను పుచ్చుకున్నాడు. ఆ తర్వాత ఎక్కువ వికెట్లు పడగొట్టినవాడు వాలంటైన్. వాల్సు అస్సే వికెట్లు ఇతని లింగ్‌కు బలి అయిపోయినాయి. మిగిలిన ఒక్క వికెట్టు నిన్న టిది. దాన్ని సోబర్స్ పడగొట్టాడు. ఈఆటలో గిబ్స్ లింగ్ బ్రహ్మాండంగావుంది. అతను 26 వోవర్లు లు చేశాడు. అందులో 5 మెయిడెన్‌లు, 66 పరుగులు మాత్రం ఇచ్చాడు. వాలంటైన్ 4 వికెట్లకు 86 పరుగులు ఇచ్చాడు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జనవరి 17.

మార్చి వాయిదా ధరలు ఈవారం ఇలా వున్నవి,	
ప్రారంభం ధర	31.98
ముగింపు ధర	32.02

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 18:

నండి రెడి	రు. 208-20
బంగారం రెడి	రు. 117-25
నవరన్	రు. 90-50

దక్షిణ రైల్వే

బేసిన్‌బ్రిడ్జి రైల్వే స్టేషనువద్ద "క్రొత్త పార్సిల్ ఆఫీసు" మూసివేత

బేసిన్‌బ్రిడ్జి రైల్వేస్టేషనువద్దనున్న కాంట్రాక్టు పార్సిల్సు డెలివరీ ఆఫీసు తేదీ 16-1-1961 నుండి మూసివేయబడినది. అట తేదీనుండి బొంబాయి, కలకత్తా ప్రాంతాలనుండి మద్రాసు సెంట్రల్ స్టేషను, మరియు సిటి బుకింగ్ ఆఫీసులు, సబర్బన్ స్టేషనులకు బుక్ చేయబడిన పార్సిళ్ళు (యిదివరకు బేసిన్ బ్రిడ్జివద్ద డెలివరీ ఏర్పాటు చేయబడినవి) సాల్టు కొంటార్సు "క్రొత్త పార్సిల్సు ఆఫీసు" వద్ద డెలివరీ యిచ్చుటకు ఏర్పాటు చేయబడినది.

మద్రాసు, 11-1-61. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ఆంధ్రప్రదేశ్ జైళ్ల డిపార్టుమెంటు

సంక్షిప్త టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరింపబడిన జైళ్లకు 1-4-1961 మొదలు 31-3-1962 తేదీ వరకు కావలసిన కలపు, నూలు, ఇనుప సామానులు మొదలగు ముడి పదార్థములు సప్లయి చేయుటకు సీలు చేయబడిన టెండర్లు పదరు జైళ్ళకు ఎదురుగా వ్రాయబడిన తేదీలలోగా ఆయా జైళ్ళ సూపరింటెండెంటులచే తీసుకొనబడును.

జైలు పేరు	టెండరు అంగీకరించుటకు ఆఖరు తేదీ
1. సెంట్రల్ జైలు, విశాఖపట్నం, బోర్స్టల్ స్కూలు, విశాఖపట్నం.	6-2-1961 (సోమవారం)
2. సెంట్రల్ జైలు, రాజమండ్రి.	8-2-1961 (బుధవారం)
3. సెంట్రల్ జైలు, వరంగల్లు.	14-2-1961 (మంగళవారం)
4. సెంట్రల్ జైలు, హైదరాబాద్.	15-2-1961 (బుధవారం)

2. సెంట్రల్ జైలు-విశాఖపట్నం, బోర్స్టల్ స్కూల్—విశాఖపట్నం లకు కావలసిన సరుకులు సప్లయి చేయుటకు విశాఖపట్నం సెంట్రల్ జైలు సూపరింటెండెంటుచే కామన్ టెండర్లు(Common Tenders)అంగీకరింపబడును.

3. పూర్తి వివరములు సదరు జైలు సూపరింటెండెంట్ల వద్ద నుండి పొందవచ్చును.

యస్. యమ్. హసన్,
ఆంధ్రప్రదేశ్ జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్.

(ప్రక్క కాలంతరువాయి)

షరా 1—(i) పై 20 వ అయిటంలో వడ్రము, కమ్మరములో ముగ్గురు డిమాన్‌స్ట్రేటర్లు, పీచుతో తాళ్ళు తయారీ, నవారు పరిశ్రమలో ఒక డిమాన్‌స్ట్రేటరు, బొమ్మల పరిశ్రమకు ఒక డిమాన్‌స్ట్రేటరు కావలెను.

(ii) పై 21 వ అయిటంలో, వడ్రము, కమ్మరము పరిశ్రమలో ఎనమండుగురు మేస్త్రీలు, తోళ్ళ పరిశ్రమకు ఒక మేస్త్రీ, వడుకు పరిశ్రమకు ఒక మేస్త్రీ, బొమ్మల పరిశ్రమకు ఒక మేస్త్రీ కావలెను.

(iii) పై 22-వ అయిటములో, నవారు పరిశ్రమకు అయిదుగురు ఇన్‌స్ట్రక్టర్లు, పట్టుపని, లేసు పనులకు ఒక ఇన్‌స్ట్రక్టరు, తాటి పీచుతో బ్రషులు తయారీ పరిశ్రమకు ఒక ఇన్‌స్ట్రక్టరు, కొమ్ము పరిశ్రమలకు ఒక ఇన్‌స్ట్రక్టరు, బొమ్మల పరిశ్రమకు ఒక ఇన్‌స్ట్రక్టరు, సుద్దముక్కల తయారీకి ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లు కావలెను.

(iv) పై 23-వ అయిటంలో నవారు పరిశ్రమకు ఇద్దరు, పట్టుపని, లేసు పనులకు పదహారుగురు, క్రాఫ్టుకు ఒకరు ఇన్‌స్ట్రక్టర్లు (స్త్రీలు) కావలెను.

(సం) బి. బాలకృష్ణమూర్తి
సెక్రటరీ,
జిల్లా పరిషత్తు, విశాఖపట్నం.

మార్కెటధరలు

హైదరాబాద్

హైదరాబాద్, జనవరి 18:
శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజి, హైదరాబాదు.

1 నన్నబియ్యం	66/73
2 దొడ్డుబియ్యం	49.50/52
3 అక్కులు బియ్యం	52/54
4 నంబరు 19 బియ్యం	54/55.00
5 గొట్టిబియ్యం	
6 నెం. 24 బియ్యం	66/67
7 ఎస్. కె. కె. బియ్యం	61.00/65
8 కుసుమ బియ్యం	55/59.50
9 కె 12 బియ్యం	60/61
11 తెల్ల జొన్నలు	44/46.50
12 అప్పి జొన్నలు	30/35.00
13 పచ్చ జొన్నలు	32/33.00
14 పసుపు	95/106
15 కందులు	39/42.00
16 ఎర్ర కందులు	34/35.00
17 పెసలు	48/50
18 మినుములు	47/49.75
20 శనగలు	49.50/50.00
21 ఉలవలు	30/31.00
22 బెల్లము	30/40
23 మిర్చి	102/136
24 చింతపండు	40/84
25 ఉల్లిగడ్డ	22/24.50
26 గోధుమలు	55/66
27 ఎర్ర గోధుమలు	
28 కుక్క గోధుమలు	
29 కుసుమలు	61/66
30 పువ్వులు	130/142
31 ఇలాతి పలుకు చిన్నది	76/31
32 ఇలాతి పప్పు పెద్దది	104/105
33 ఆముదాలు	63/66.00
34 వత్తిగింజలు	36.13/36.65
35 నూనె	19.75
36 పెద్ద కందిపప్పు	56/60
37 చిన్న కందిపప్పు	49/52
38 మినప్పప్పు	65/66
39 పెసరపప్పు	64/65
40 శనగ పప్పు	62/63
41 సీమ శనగపప్పు	48/56
42 లంక పప్పు	36/37
43 ధనియాలు	85/92
44 ఇలాతికాయ	65

బంగారు మార్కెట్

హైదరాబాద్, జనవరి 19: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	137.00
2. ఆభరణ వీపులు	137.25
3. నవరసు	90.00
4. వెండి 100 తులాలు	233.00
5. ,, చిల్లర తులం	2.34

మద్రాసు

మద్రాసు, జనవరి 18:

నవరసు (8 గ్రాములు)	రు. 91.50
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 119.50
మూసా బంగారం 10 గ్రాములు	రు. 118
వెండి, దిమ్మెలు రెడి (1 కిలోగ్రాము)	రు. 205
వెండి చిల్లర దర (10 గ్రాములు)	రు. 2.15
పేరుశనగ నూనె (226.66 కిలోగ్రాము) మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ సెల్లర్ 3 యస్. యస్. ఎ. రెడి	రు. 448—449
ఆముదం (226.80 కిలోగ్రాము) తిరువత్తూరు	355

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతములోని చిల్లర అడవి ఫలసాయములు అమ్మకము నకు అప్పుడప్పుడు లభించును. వానిని కొనదలచినవారు, యీ క్రింది సంతకము దారుపద్ద తమ పేర్లు నమోదు చేయించుకోవలెను. అట్లు చేసికొన్నచో, అమ్మకములు జరుగునప్పుడంతయు వార్తకు అమ్మకపు నోటీసులు పంపుటకు వీలగును. ఇతర వివరములు కావలసిన యెడల కోరినవారికిపంపబడును. టి. వి. ఎస్. రావు
జనరల్ మేనేజరు.
ది ఆంధ్రా షెడ్యూల్డు ట్రైబ్సు కోఆపరేటివ్ ఫైనాన్స్ & డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం-4.

స్మాల్ కాసెస్ కోర్టు, మద్రాసు
దావా నెం. 6599 ఆఫ్ 1960.

వాదులు: ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్
ప్రతివాది: పి. రంగయ్య చెట్టి, నవాబ్ పేట, నెల్లూరు

ప్రతివాదికి తెలియచేయుటవిమనగా పైనుదహరింపబడినవ్యాజ్యము తాలూకు రు. 1288.24ను, వ్యాజ్యపుఖర్చు మొత్తమునువసూలు చేయుటకు చీఫ్ జడ్జిముందు 2-2-61లో ఉదయం 11 గంటలకు విచారింపబడును. ఆదినము ప్రతివాది హాజరు కానియెడల వ్యాజ్యము ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును.

సి. వాసుదేవన్, వాదులఅడ్వకేట్.

ది మద్రాసు హాండ్‌కర్చీఫ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్
28, ఆర్మ్యాగ మొదలి వీధి, మద్రాసు-21.

నోటీసు

ఈ క్రింది ప్రత్యేక తీర్మానమును ఆమోదించుటకై పై అసోసియేషన్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము 8-2-61 తేదీ ము॥ 3 గంటలకు అసోసియేషన్ ఆఫీసునందు జరుపబడును.

"ఈ అసోసియేషన్ తన కార్యక్రమములను నిర్వహించుట లేదు గావున, సదరు అసోసియేషన్ సభ్యుల మేలుకొఱకై, దీనిని రద్దుచేయుట నుంచిది."

ఆదినము, పైరద్దు తీర్మానము ఓటునకు పెట్టుటకు ముందుగా, లెఖలు ఆమోదించుట, వగైరా వివరములన్నియు ఆలోచింపబడును. సభ్యులందరు సమావేశములో పాల్గొనగోరడమైనది.

వి. మల్లయ్య, కార్యదర్శి.

పబ్లిక్ నోటీసు

ఇండియా సిరమిక్స్ లిమిటెడ్

వాటాదార్లకు నోటీసు

1960 మే 6 వ తేదీన పై కంపెనీ సభ్యుల అసాధారణ సమావేశములో, పై కంపెనీ సభ్యులు "1960 ఆగస్టు 16 వ తేదీనుండి, ప్రస్తుతి మేనేజింగ్ ఏజెన్సీ కాలము అంతముకాగానే, శ్రీ ఎల్. సి. మదన్ గారిని కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా నెలకు రు. 1500 ల జీతపు రిమ్యూనరేషన్ పైగాని లేక కంపెనీ నికరలాభములలో 5% సూచ్యముగానియే మొత్తము అధికముగానున్న సదరు మొత్తంపై నియమింపబడగలరని నియు, అయినా పై కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ గామార్చబడిన తేదీ 1960 నవంబరు 7 వ తేదీవరకు వారు యెట్టి రిమ్యూనరేషన్ తీయలేదు / తీయకూడదనియు" తీర్మానించడమైనది.

పై నియామకమును 1960 ఆగస్టు 16 వ తేది నుండి 1960 నవంబరు 7 వ తేదీవరకు ఆమోదించుటకు కేంద్ర ప్రభుత్వామోదమునకై దరఖాస్తు చేయబడుచున్నదనియు, యీ విషయములో యెవరికైన యెట్టి ఆక్షేపణలున్న కార్యదర్శి, కంపెనీ లా అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, కామర్స్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారికి వీలున్నంత త్వరగా తెలియపర్చవలెననియు కోరడమైనది. 30 దినముల తరువాత దాఖలైన ఆక్షేపణలు అందుకొనబడవు.

ఇండియా సిరమిక్స్ లిమిటెడ్ కుగాను,

టి. పట్టాభి రామరెడ్డి, డైరెక్టర్.

291, లింగిచెట్టివీధి, మద్రాసు-1. 16-1-61

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

పనిపేరు : గుంటూరుజిల్లా, పలనాడు తాలూకా సిరిగిడి పాడువద్ద పులిచింతి పాయవాగుకు రిజర్వాయరు నిర్మించుట

పై నుదహరించిన పనికి సీలు వేసిన టెండర్లు "ఎ" క్లాసు కంట్రాక్టరుల నుండి K 2 కాంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. వారిచే వారి ఆఫీసులో 21-2-61 తేది సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. మిగత వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీరువారికి దరఖాస్తులు పెట్టి తెలిసికొనవలెను.

(1) టెండరు ఫారముల ఖరీదు రు. 10.20
(2) ప్రథమ ధరావత్తు రు. 19,000
(3) అదనపు ధరావత్తు రు. 19,000

టెండరు ఫారములకు, దరఖాస్తులకు ఆఖరు తేది 10-2-61. దరఖాస్తులు మేసర్జు విజయవాడ సర్కిల్ పి. డబ్ల్యు. డి. విజయవాడకు పంపేది.

(సం) సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ యింజనీరు,
విజయవాడ సర్కిల్.

రామచంద్రపురం డిస్ట్రిక్టు మునసబుకోర్టు

S. C. 464/60

వాది : వేలమూరి ఆంజనేయులు

ప్రతివాది : దినవహి పుండరీకాక్షుడు

వాది ప్రతివాదిపైన పై నెంబరుగల సొమ్ము యింటు పరిహారములకొరకు దావా చేసియున్నందున ప్రతివాది పై కోరబడిన వారి యెదుట 2-2-1961 తేదీ ఉదయం 10 30 గంటలకు హాజరయి ఆక్షేపణలు తెలియచెసికొనినచో పరోక్షముగు తీర్పు చేయబడును.

దువ్వూరి ప్రభాకరమూర్తి,
వాది అడ్వకేటు, రామచంద్రపురం.

పి & టి డిపార్టుమెంటు

డిప్యూటీ అకౌంటెంటు జనరల్, తంతి, టెలిఫోన్లాఖ, హైదరాబాదు, దక్కన్ 5-28 వారిచేత వారి ఆఫీసువందలి తుక్కు కొరితిలను 1961 సం॥నకు కొనుటకు, భారతి అగ్రహారిని తెరవుపు 25-1-61 మొ॥ 12 గం॥లవరకు కొటేషన్లు కోరడమైనది. టెండర్లను సీలు చేయబడిన కవర్లలో ఉంచి, కవరుపైన "టెండర్స్ ఫర్ రిమూవల్ ఆఫ్ వేస్టు పేపర్" అని వ్రాసి, కవరును డిప్యూటీ అకౌంటెంటు జనరల్ శ్రీ ఎస్. కె. వెంకట్‌కు పంపవలయును. టెండర్లు అదేదినము సా॥ 2-30 గంటలకు తెరువబడును. రూ. 100/-లను ధరావతుసొమ్ము క్రింద ఆఫీసు క్యాష్ కౌంటరువద్ద చెల్లించి పొందిన రశీదులను టెండర్లతో పంపవలయును. క్యాషు రశీదులు లేక వచ్చిన టెండర్లు తోసివేయబడును. ఇతర వివరములను వారి ఆఫీసునుండి ఏపని చేయుదినమునందైనను ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు తెలుసుకొనవచ్చును. DA-107(4)/60

ది ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.,

మద్రాసు/స్ట్రైయిట్స్

t.s.s. "స్టేట్ ఆఫ్ మదాస్"

పై నౌక ప్రయాణీకులతో, సింగపూరు, పోర్టు స్వెటన్‌హాం, పెనాంగుల నుండి నాగపట్నమునకు 20 1-61 తేదీ ఉదయం 6 గంటలకున్న, మద్రాసుకు 21-1-61 తేదీ ఉదయం 7 గంటలకున్న చేరుతుంది. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వారి సామానుతో దిగవలెను. ఏజంట్లు :

కే. సి. వి. మేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
ఫోను : 4972 తంతి: "Eastshipco"

ఈ నెల 14 వ తేదీన గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రణాళికా సప్తాహాన్ని రాజధానిలో ప్రారంభం చేశారు.

సెకండరీస్కూళ్లలో హిందీ బోధన

ఎక్కువ పీరియడ్లు కేటాయించాలని గుంటూరుజిల్లా మండలి సూచన

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జనవరి 17—గుంటూరుజిల్లా హిందీ ప్రచారక మండలి వార్షిక సమావేశం శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి (ప్రధాన మంత్రి, దక్షిణభారత హిందీ ప్రచారక సభ మద్రాసు) అధ్యక్షతను జరిగింది. శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య (సంయుక్త కార్యదర్శి, దక్షిణ భారత హిందీ ప్రచారక మహాసభ) సభను ప్రారంభించారు. కార్యదర్శి శ్రీ మక్కపాటి వెంకటరత్నం వార్షిక నివేదిక సమర్పించారు. చర్చల పిమ్మట కొన్ని ముఖ్యమైన తీర్మానాలు చేశారు.

సెకండరీ స్కూళ్లలో హిందీ భాషకు రెండు పీరియడ్లకు బదులు నాలుగు పీరియడ్లు యిచ్చి 1961 విద్యా సంవత్సరం నుంచి దానిని అమలుపరచవలసిందిగా ప్రభుత్వం వారిని కోరారు. ప్రతి స్కూలునకు ఒక ప్రథమ శ్రేణి పండితుని నియమించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరొక తీర్మానంలో దక్షిణభారత హిందీ ప్రచారక సభవారి రాష్ట్ర భాష, ప్రవీణ, ప్యాసైనవారికి ఓరియంటల్ డిగ్రీ కల వారికి యిచ్చిన సౌకర్యాలు యివ్వవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని కోరారు.

తెనాలి హిందీ ప్రేమీమండలి భవనంలో శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ (సంయుక్త కార్యదర్శి, దక్షిణ భారత హిందీ ప్రచారక సభ, ఆంధ్ర) అధ్యక్షతను హిందీ యోగ్యతా పత్ర వితరణోత్సవం జరిగింది. 1960 ఆగస్టులో జరిగిన పరీక్షల్లో తెనాలి కేంద్రంలో ఉత్తీర్ణులైన వారికి యోగ్యతా పత్రములు ప్రథమ, ద్వితీయ బహుమతులు శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి బహూకరించారు. 200 మంది విద్యార్థులు స్వయంగా యోగ్యతా పత్రములు గ్రహించారు. మండలి కార్యదర్శి శ్రీ బోయపాటి నాగేశ్వరరావు తమ నివేదికలో 1960 లో 1116 మంది తెనాలి కేంద్రం నుంచి వివిధ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, గుంటూరు రాజేశ్వరరావుగార్లు, హిందీ భాషాప్రశస్తతను గురించి ఉపన్యసించారు. శ్రీ బోయపాటి నాగేశ్వరరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

గుంటూరు

మాజేటి గురవయ్య హైస్కూలు హాలులో పట్టణ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యాన 15 వ ప్రమాణపత్ర వితరణోత్సవం జరిగింది. సభాధ్యక్షులుగ దక్షిణభారత హిందీ ప్రచారసభ (మద్రాసు) కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య (జాయింటు సెక్రటరీ), కీర్తిశేషులు వరుధర్మరాజశర్మ చిత్రపట ఆవిష్కర్తగాను, గుంటూరు చందాజీ కూబాజీ కంపెనీకి చెందిన శ్రీ గిరిధరలాల్ సోలంకీ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి సర్టిఫికేట్లు పంచుటకు, శ్రీ చిట్టూరి లక్ష్మీ నారాయణశర్మ (సెక్రటరీ, ఆంధ్ర శాఖ హైదరాబాదు) ఉపన్యాసకులుగను, శ్రీ నండూరి శోభనాద్రి ఆచార్యులు, తదితరులు పచ్చారు.

అతిథులకు గుడివాడ పుల్లారావు, కంభంపాటి సత్యనారాయణమూర్తి (కార్యదర్శి), చావలి కోటేశ్వరరావు, సి. హెచ్. హెచ్. సరసింహమూర్తి, మండా హనుమచ్ఛాస్త్రి వగైరాలు స్వాగతం చెప్పారు. వేదపాఠి శ్రీ కలవకొలను గోపాలకృష్ణమూర్తి వేదపారాయణ, శ్రీ పిసుపాటి వెంకటసూర్యనారాయణ "భాను" హిందీ కావ్యపఠనాన్ని వివరించారు. సాయంకాలం సభలో శ్రీ గుడివాడ పుల్లారావు వేదికపైకి అతిథులను ఆహ్వానించారు. కార్యదర్శి నివేదిక సమర్పించారు.

గత ఆగస్టు పరీక్షలో ఉత్తీర్ణులైన 252 మందికి సర్టిఫికెట్లు శ్రీ గిరిధర్‌లాల్ సోలంకి పంచిపెట్టారు. శ్రీ డి. వి. ఎస్. అప్పారావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రభాష పరీక్షలో ద్వితీయ స్థానం ఈ కేంద్రంలో వచ్చినందుకు తులసీ రామాయణం బహూకరించారు. సభాధ్యక్షులు శ్రీ శాస్త్రి విద్యార్థులను వ్యావహారిక భాషను గూర్చి శ్రద్ధ వహించవలసిందిగా ప్రోత్సహించారు. శ్రీ చిట్టూరిలక్ష్మీనారాయణ శర్మ కీర్తిశేషులగు వరుధర్మరాజశర్మ గుణగణాలను స్తుతించారు. శ్రీ ఉప్పుడ రాజగోపాలకృష్ణయ్య శ్రీ ధర్మరాజశర్మ అకాల మరణానికి సంతాపం ప్రకటించారు. ధర్మరాజశర్మ చిత్రపట ఆవిష్కరణ చేశారు. శ్రీమతి బందా అనసూయమ్మ కీర్తిశేషుల పట్ల సానుభూతిగా ప్రాగుచేసిన పైకాన్ని సభవారి యెదుట వల్లించారు. శ్రీ కం. వ. మూర్తి శాస్త్రిగారికి ఖద్దరు శాలువా బహూకరించారు. (స్వ. వి)

కర్నూలు

కర్నూలు హిందీ ప్రేమీమండలి కొత్త అధ్యక్షులుగా శ్రీ పాలాది రామయ్య (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) ఎన్నికైనారు.

స్థానిక హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన మున్సిపల్ మిడిల్ స్కూలులో జరిగింది.

ప్రారంభంలో కార్యదర్శి శ్రీ కె. శివశర్మ వార్షిక నివేదికను ప్రవేశపెడుతూ 1960—61 బన్డెటును చదివి వినిపించారు. పిమ్మట క్రిందివారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు : పాలాది రామయ్య, ఉపాధ్యక్షులు : ఎన్. ఎన్. గుప్త, ఎన్. సి. లక్ష్మయ్య, కార్యదర్శి : కె. వి. శివశర్మ, సహాయ కార్యదర్శులు : ఎం. శేషగిరిరావు, జి. రామచంద్రయ్య. సభ్యులు : అయ్యపురెడ్డి, ఆర్. వి. శేషాద్రి, జి. నరసింహులు, ఎల్. సరస్వతి, ఎస్. సూర్యనారాయణ, వై. నారాయణ, జి. సరస్వతి, టి. వట్టాభిరామయ్య, కె. శివభూషణం, ఎ. ఇ. పద్మనాభరావు, పి.వి. ధర్మారెడ్డిగార్లు.

మద్రాసు, హైదరాబాదు దక్షిణ హిందీ ప్రచారసభ కార్యదర్శులు శ్రీయుతులు ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, బాలచంద్ర ఆప్టేలకు సన్మానం చేయాలని, వచ్చే నెలారంభంలో వార్షికోత్సవం జరపాలని, ప్రారంభకులుగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను ఆహ్వానించాలని తీర్మానించారు.

దక్షిణభారత హిందీ ప్రచార సభకు క్రింది ప్రతినిధులను పంపుటకు తీర్మానించారు. శ్రీయుతులు పి. వి. నరసింహయ్య, ఆర్. వి. శేషాద్రి, కె. శివభూషణం, కుమారి పి. సులోచన, జి. సరస్వతి, ఎల్. సరస్వతి, జి. నరసింహులు, ఎన్. సూర్యనారాయణ, ఎన్. సుబ్బయ్య.

ఈ వార్షికోత్సవ సందర్భంలో 1957 నుండి జరిగిన కృషిని గురించి తెల్పేందుకు ప్రత్యేక సంచికను ప్రచురించాలని నిర్ణయించారు. శ్రీ ఎన్. ఎన్. గుప్త, శ్రీ చిన్నలక్ష్మయ్య మాట్లాడారు.

పైర్లపంపిణీ ఏర్పాట్లు

కర్నూలులారీ, బస్సు యజమానుల సంఘం సూచన

కర్నూలు, జనవరి 16 : స్థానిక లారీ బస్సు యజమానుల సంఘ కార్య నిర్వాహక వర్గ సభ్యుల అత్యవసర సమావేశం శ్రీ మారెం సత్యనారాయణ అధ్యక్షతను జరిగింది.

కర్నూలులో నెలకొల్పిన పైర్ల సిండికేటులో గౌరవ సభ్యులుగా తమ సంఘం నుంచి తీసుకోవాలని ఈ సంఘ సభ్యులను గుర్తించి పైర్లు ఇవ్వాలని, వీరి ఖర్చుకుగాను సిండికేటు వసూలు చేయరాదని, ఈ విషయంలో సిండికేటు నిర్ణయం చేసిన యడల ప్రభుత్వం సూచించిన ఈ సంఘాల ఆశయమే నశిస్తుంది కాబట్టి ప్రభుత్వంతో సంప్రదించాలని తీర్మానించారు.

పైర్ల కంపెనీనుండి పైర్లు సంఘ సభ్యులకు సరాసరి వచ్చే లాగున ప్రభుత్వం ద్వారా కృషిచేయాలని తీర్మానించారు.

తర్వాత కార్యదర్శి శ్రీ సి. హనుమంతరెడ్డి మాట్లాడుతూ, యజమానులే బృందంతో సంఘాన్ని స్థాపించుకొని తమ బాధ్యతలను గురించి పరస్పర సహకారాలతో మెలుగుచున్నప్పుడు ప్రభుత్వం కూడా పైర్ల పంపకం — వ్యాపారస్తులకు అనుమతి యివ్వరాదని, జిల్లాలో సంఘాలు లేనప్పుడు అలా చేయవచ్చునని తెల్పారు.

శ్రీయుతులు యం. ఎ. అజీజ్, కె. ఇదుర్‌సాహెబ్, ఎ. రామచంద్రారెడ్డి గవర్నెని మాధవరావు, సయ్యద్ యూసూఫ్‌మియ్యా మాట్లాడారు.

బస్సు, లారీల యజమానులకు సక్రమమైన పద్ధతులతో సకాలంలో పైర్లు యింకా తదితర అవసరాలు కలుగజేసేందుకు ప్రభుత్వంతో సంప్రదించుటకు శ్రీ హనుమంతరెడ్డికి అధికార మిచ్చారు. కర్నూలుజిల్లా లారీ, బస్సు యజమానుల సంఘ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీడి. సంజీవయ్యకు తమ అవసరాలను, కష్టాలను గురించి వినతిపత్రం సమర్పించారు. వారిలో ముఖ్యులు శ్రీ యం. సత్యనారాయణ (అధ్యక్షులు), శ్రీ ఇదుర్ సాహెబ్, యం. ఎ. అజీజ్, గవర్నెని మాధవరావు, ఎ. రామచంద్రారెడ్డి, సి. హనుమంతరెడ్డి ప్రభృతులు వున్నారు.

మధుర, జనవరి 16 : ప్రతిన్యాయవాదుల సంఘానికి సరైన న్యాయశాస్త్ర పుస్తకభాండాగారాలుండాలని అహ్వానం పోకోరు న్యాయాధీశుడు శ్రీ సి. పి. సన్నా నేడిక్కడ చెప్పారు.

ప్రజల జీవితంలో నవీనత చేకూర్చేందుకు విద్యావ్యాప్తి

విద్యాశాఖ కేంద్ర సలహా సంఘంలో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 17 : ప్రజలకు సమానావకాశం కల్పించి, మన ప్రజా జీవితానికి నవీనత చేకూర్చేందుకు దేశంలో విద్యావ్యాప్తి ముఖ్యము" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

సమానావకాశముంటే విద్య నభ్యసించి దానివల్ల పుపయోగం పొందుట మన మూలభావము. విద్య నభ్యసించే శక్తి గలవాళ్లు విద్యనభ్యసించాలి. ఇందువల్ల తుదకు దేశంలోని అందరూ విద్యనభ్యసిస్తారు. దేశంలో విద్యావ్యాప్తి జరుగుతుంది" అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన కేంద్రసలహా సంఘం 25 వ వార్షిక సమావేశంలో (బొంబాయినుండి తిరిగివచ్చినవెంటనే) ఉపన్యసిస్తూ "దేశంలో విద్యావ్యాప్తి ఉద్దేశాలకు సామ్యవాద సమాజలక్ష్యానికి సంబంధం ముండేట్లు చూడాలి"అని ప్రధాని నెహ్రూ కోరారు.

"ప్రపంచ భవిష్యత్ విజ్ఞానశాస్త్రము, ఆధ్యాత్మికతలపై ఆధారపడి వుంటుందని తోస్తున్నది. ఈ రెంటిలో ఏదొక్కటివున్నా చాలదు. ఆధ్యాత్మిక, విజ్ఞానశాస్త్ర శక్తులు రెండూ ముఖ్యావసరములు.

స్కూలు పిల్లలు పుస్తకాలను లుస్కూకు మోసుకపోవడంలో వాళ్ళు పడుతున్న కష్టం నిపుణుల సంఘానికి చాలా ముఖ్య సమస్యగా కన్పించకపోవచ్చు నిపుణుల సంఘం పెద్ద పెద్ద విషయాలు చర్చిస్తుంటుంది గనుక. పిల్లలు స్వేచ్ఛగా చేతులు వూపుకుంటూ స్కూలుకు వెళ్ళేందుకు వీలుగా చౌక ధరకు పత్రయించే కాన్వాస్ చంకసంచులు తయారు చేయాలి" అని ప్రధాని నెహ్రూ చెప్పారు.

విద్య గురించి గట్టిగా శ్రద్ధ వహించనిదే దేశం అభివృద్ధి కాందగలదని ఎవరయినా భావిస్తే అది నాకు వింతగా తోస్తుంది. 'విద్యావంతులు', అని ఏ దృష్టితో చూసినా పిలిపించుకోవటానికి అర్హతలేనివాడు జీవితంలో బాగా పేరొచ్చారు-అంటే, డబ్బు సంపాదన దృష్టితో చూస్తే-కాని; డబ్బు సంపాదించే శక్తి మాత్రమే పొందగలిగే సమాజం కోరుదమన లక్ష్యం. ఇంకా పలే ముఖ్యమైనవి వున్నాయి. డబ్బు సంపాదనకే ప్రముఖ స్థానమిచ్చినా, కొన్ని ఇతరశక్తులు కూడా దానికి దీటుగా నిలబడగలవి వున్నాయి."

"విద్యకు ఒక ఆదర్శం అంటూ వుండాలి. ఇది మనం కాంక్షించే సమాజానికి అనుగుణమైనది కావాలి. మన రాజ్యాంగం విశాల ప్రాతిపదికపై సూత్రాలు రూపొందించింది. సోషలిస్టు సమాజస్థాపనలో పార్లమెంటు మరో అడుగు ముందుకు కెళ్ళింది. నిజానికి చాలా పెద్ద ధనికశేఖాల కంటె మన సోషలిజం తిక్కుపే. అసలు మనం సోషలిజానికి సమీపంలో, ఎటువైపు చూసినా లేము. కాని, ధనికవ్యవస్థగల కలిగిన కొన్ని ఇతర సమాజాలు మనకంటె ఎక్కువ సోషలిజాన్ని కలిగివున్నాయి. ఈ సోషలిజం తిప్పనిసరి. అదేపనిగా పాగేసుకుందామనే సమాజ వ్యవస్థ పాతకాలపునాటిదయిపోయింది. ఇక ఎప్పుడో అప్పుడు సోషలిస్టు సమాజం దీనిసానం ఆక్రమిస్తుంది."

దక్షిణాదిని ఆరోగ్య వసతుల సమన్వయం

తిరుపతిలో మంత్రులసభ సూచనలు

తిరుపతి, జనవరి 17 : దక్షిణాదిరాష్ట్రాలలోని మెడికల్ (అలోపతి) ఆరోగ్య, ఆయుర్వేదవైద్యులకు వేతనాలు ఒకేరకంగా వుండేటట్లు చూడాలని దక్షిణరాష్ట్రాల ఆరోగ్య మంత్రులసభవారు సిఫారసుచేశారు. వీరి సమావేశం నేటి ఉదయంతో సమాప్తమైంది.

ఈ దఫా సమావేశాన్ని మేనెలలో బహుశా ఊటకమండలంలో ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఆ సమావేశంలో పరిశీలనకుగాను ఏప్రిల్ 15 వ తేదీకి తగిన సూచనలు చేయాలని కోరుతూ వాలుగు దక్షిణాదిరాష్ట్రాల ఆరోగ్యశాఖల కార్యదర్శులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. దానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసుల డైరెక్టరు కార్యదర్శిగావున్నారు. ఈ సంఘ సమావేశాలకు భారతప్రభుత్వం ప్రతినిధి ఒకరినిఆహ్వానించాలనుకున్నారు. భారత ప్రభుత్వం ఆరోగ్యశాఖ ఉద్యోగుల వేతనాలను దృష్టిలో వుంచుకోవాలని కూడా నిశ్చయించారు.

ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య ప్రదర్శనశాలను నెలకొల్పినందుకు ఈ సభవారు హర్షం వెల్లడించారు. అయితే రాష్ట్రాలలో కూడా అందులోను దక్షిణాదిని ఒక ప్రదర్శనశాలను నెలకొల్పాలని కోరారు.

రాష్ట్రాలలోని మతాశిశుసంక్షేమం, కుటుంబనియంత్రణ, పాఠశాలలో ఆరోగ్యసౌకర్యాలు గురించి సమీక్షిస్తూ వీనిని సమన్వయపరచవలసిన అవసరం కలదన్నారు. ప్రజారోగ్యశాఖల డైరెక్టర్లు అప్పుడప్పుడూ సమావేశమైనప్పుడు ఇది వారి చర్చనీయాంశాలలో ఒకటి కావాలని కోరారు.

కేంద్ర ఆరోగ్యసంస్థ సిఫారసు చేసిన విధంగా ఆరోగ్యం పెంపు పథకాలు అమలు చేయడమై మైసూరు ప్రభుత్వం సిద్ధంచేసిన బిల్లు దృష్ట్యా, ఇతరరాష్ట్రాలు తీగిన పరిశీలనలు చేయవలసివుంటుందన్నారు.

ఇతరరాష్ట్రాలలో వుంటున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వైద్యసౌకర్యాల నిబంధనలను సడలించవలసి వుంటుందని భావించి, ఇందుకు సంబంధించిన వివరాలను రూపొందించాలని నిర్ణయించారు.

ఆరోగ్యశాఖ ఉద్యోగుల శిక్షణ ఒకే చోటనే వుంచడానికి గాను, ఈమధ్యను ఢిల్లీ సభలో జరిగిన చర్చలను పరిశీలించిన పిమ్మట చర్చించాలనే నిశ్చయానికి వచ్చారు.

అంతర్జాతీయ విజ్ఞానసమితి ద్వారా తుయవ్యాధి క్లినుకుల్లకు ఎక్స్‌రే పరికరాలు వగైరాల సప్లయికి వున్న నిబంధనలు కఠినంగా వున్నవని, వీనికి చెందిన సీబ్బంది, శిక్షణ ఏర్పాట్లు, భవనాల ఏర్పాటును గురించి తగిన వివరణకావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

సెలవరి చెల్లింపుల పద్ధతిని గ్రామాలలోను, బస్తీలలోను ఆరోగ్య పథకం అమలుకు, ఆంధ్రప్రదేశ్ అనుభవాన్ని గమనించదలచారు.

కుటుంబనియంత్రణకు అమలు జరుగుతున్న జాతీయపథకంపట్ల సంతృప్తి ప్రకటించారు. అయితే పేదవర్గాలకు ఇందుకు సంబంధించిన పరికరాలు ఉచితంగా సప్లయి చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీనిని ఉత్పత్తి చేయాలని కోరారు.

బోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు దక్షిణాదిని పూర్తిసౌకర్యాలు లేనందున భారతప్రభుత్వం లేదా పరస్పర సహాయపథకంద్వారా స్థలియుండ్లు పద్ధతిని ఒకరాష్ట్రంలోని సౌకర్యాలను మరొక రాష్ట్రంలోనివారు వినియోగించుకోవాలని కోరారు. ఒక్కొక్క రాష్ట్రంలో ప్రత్యేకకోర్సులు ప్రారంభించి, వానిలో ఇతరరాష్ట్రాలకు సీట్లు యిచ్చేయోచనలు జరగాలన్నారు. మెడికల్ సర్వీసుల డైరెక్టర్లతో కూడిన సంఘం ఈవిషయాన్ని పరిశీలించాలని నిశ్చయించి, దీనికి మేజర్ కె. ఎన్. రావును కార్యదర్శిగా నియమించారు.

దేశీయ వైద్యవిద్యా బోధన సౌకర్యాల సమస్యను, కేంద్ర ఆయుర్వేద సంఘం పాఠ్యాంశాలు వగైరాలను గురించి సిఫారసులు చేసిన పిమ్మట పరిశీలించదలచారు.

ఒక రాష్ట్రం రోగులను, మరొక రాష్ట్రం ఆసుపత్రులలో చేర్చుకొనడానికి నిరాకరిస్తున్నారనే ఫిర్యాదుల దృష్ట్యా, దీనిని శ్రద్ధగా గమనించాలనుకొన్నారు.

ఒక రాష్ట్రంలో మిగులుగా వున్న వైద్యనిపుణులను, అలాంటి వారు తక్కువగావున్న రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలని తీర్మానించారు.

కలరా, మసూచి, మలేరియా వంటి అంటు వ్యాధులను నివారించడానికి గాను, ఇరుగు పొరుగు జిల్లాల ఆరోగ్యశాఖాధికారులు 3 నెలల కొక దఫా, ఆరోగ్యశాఖల డైరెక్టర్లు సంవత్సరానికి 2 దఫాలు సమావేశమై చర్చించుకోవాలని సిఫారసుచేశారు. సరిహద్దు జిల్లాల విషయంలో ఈ ఏర్పాట్లకు అధిక ప్రాధాన్యమిచ్చారు.

మదరాసు ఆరోగ్య మంత్రి శ్రీ మాణిక్యవేలు అధ్యక్షతన వహించినతొలిరోజు సమావేశంలో భారత ప్రభుత్వం ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. శాండర్ ప్రసంగిస్తూ ఆరోగ్య పథకాలకు అవసరమైన మేరకు ఆతృతీయ ప్రణాళికలో కేటాయింపులు, డబ్బు కొరతవల్ల జరగలేదన్నారు.

ఆరోగ్యశాఖ ఉద్యోగుల కేంద్ర సర్వీసు పథకాన్ని గురించి ప్రస్తావిస్తూ దీనికి ఆంధ్రప్రదేశ్ ఆమోదించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అత్యవసరమన్నారు. ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి సీనియర్ ఉద్యోగుల మార్పు మంచిదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త అభివందనాలతో సభ ముగిసింది.

కూచిపూడి నాట్యం

శ్రీ కోరాడకు గుడివాడలో ఘన సన్మానం

గుడివాడ, జనవరి 17 : స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల సందర్భంలో శ్రీ రామవిలాస సభవారి అంతర్జాతీయ ప్రఖ్యాతి నందిన నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుకు ఘనమైన సన్మానం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు నాట్యకళా కోవిదుడు శ్రీ బి. వి. నరసింహారావు అధ్యక్షత నహించారు.

శ్రీ రామవిలాస సభ అధ్యక్షులు శ్రీ టి. శివప్రసాదరావు, సభాధ్యక్షులు శ్రీ బి. వి. నరసింహారావుకు, శ్రీ కోరాడ నరసింహారావుకు పుష్పమాలలు సమర్పించారు. శ్రీ కోరాడ నరసింహారావు కోరడను పద్య పూర్వకంగా శుభాకాంక్షలతో దీవించారు.

అధ్యక్షుని తొలి పలుకులు అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. ధనంజయరావు శ్రీ కోరాడ నాట్య విశిష్టతను వివరించారు. శ్రీరామవిలాససభ కార్యదర్శి శ్రీ గడమణుగు సీతారామాంజనేయులు శ్రీ కోరాడను నూతన పట్టు వస్త్రాలతోను, చందన తాంబూల పుష్పాలతోను సత్కరించారు.

శ్రీ కోరాడ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ అంతర్జాతీయ పోటీలలో తాము ప్రదర్శించిన నృత్యాలను సంగ్రహంగా సోదాహరణంగా చూపారు. అధ్యక్షులు శ్రీ కోరాడ నాట్య కౌశలాన్ని వివరించి,ఆశీర్వదించవలసిందిగా సదస్యులను కోరారు.

బేబీ ముబారక్ నాట్యం చేసింది. ఈమెకు రామవిలాస సభవారొక రజత పతకాన్ని బహూకరించారు. కార్యదర్శి శ్రీ డి. వి. ఎస్. రామారావు అభివందనాలతో సభ ముగిసింది. (స్వ. వి)

రైతులకు ప్రభుత్వ సహాయం

అందటంలో చిక్కులు: తిమ్మారెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: మూడవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం కలదని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఎ. పరోజనీదేవి హాలులో భారతి ప్రణాళికా సప్తాహం సందర్భంలో కర్షక దినాన్ని ప్రారంభిస్తూ అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ కృషికి సమాజ్ ఆధ్వర్యంలో జరుపబడింది. రైతులు ఆహారోత్పత్తిని పెంచాలని ఉపముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రైతులకు సహాయం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆ సహాయాన్ని అందుకోవటానికి ఎన్నో నిబంధనలు, పద్ధతులు అడ్డువస్తున్నాయన్నారు. సహకార వ్యవసాయం సరిగా పనిచేయటంలేదని, అభివృద్ధి చాలా అవసరమని అన్నారు.

శ్రీ ఎమ్. బాపినీడు, శ్రీ ఎస్. చెన్నారెడ్డి, భాగారెడ్డి, మొదలయినవారు మాట్లాడారు.

కృషికి సమాజ్ కార్యదర్శి శ్రీ పి. హనుమంతరావు సభికులకు స్వాగతం చెప్పారు. భారతప్రభుత్వ ప్రణాళికా ప్రచార ఉన్నతోద్యోగి శ్రీ సి. వి. హెచ్ రావు అభివందనలు తెల్పారు.

కుష్ఠు! 20 రోజులలో పాతికభాగం గుణం!!!

శ్రీ గ్రంధే రఘురామ గుప్తగారికి, అమరజ్యోతి ప్రొడక

గంటల పంచాంగం

కార్వరినామ సం॥ మాఘ శు॥ తదియ 1961 సం॥ జనవరి 19 గురువారం గు॥ తదియ సా. 4-28 ధనిష్ఠ ఉ. 8-0 శతభిషం. తె. 5-48 వర్జ్యం ప. 2-32 ల 8-59 కు.

శు॥ చవితి జనవరి 20 శుక్రవారం శు॥ చవితి ప. 1-41 పూర్వాభాద్ర తె. 4-12 వర్జ్యం ప. 11-46ల 1-16కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపరి యుపకారము తన మనంబున కగుదా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు తెల్లన్.
(మహాభారతము)

కార్వరినామ సం॥ మాఘ శు॥ తదియ
గురువారం

పోస్టుద్వారా విద్య

పోస్టుద్వారా విద్యాబోధన పథకం కొత్త దేమీ కాదు. ఈ పద్ధతి చాలా దేశాలలో అమలులోవుంది. మన దేశంలో కూడా ఇప్పుడు కొన్ని ప్రైవేటు సంస్థలు, ట్యూటోరియల్ కళాశాలలు ఈ పద్ధతినే అవలంబిస్తున్నాయి. ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా విద్యాబోధన పద్ధతి మన దేశంలో కొన్ని రకాల సాంకేతిక విద్యలకు, వ్యాపారవిద్యలకు, ఉద్యోగ పరీక్షలకు మాత్రం పరిమితం అయివుంది. ఇప్పుడు మూడో ప్రణాళికలో ఈ రకం కార్యక్రమాన్ని మరికొంత పెద్ద స్థాయిలో నడిపించాలని ప్రభుత్వ ఆశయమైనట్లు కేంద్ర విద్యా మంత్రి శ్రీ మాలి మొన్న 16న ఢిల్లీలో విద్యాశాఖోద్యోగుల సమావేశంలో వెల్లడించారు.

అయితే ఇక్కడ గ్రహించవలసిన కొన్ని ముఖ్యవిషయాలు వున్నాయి. పోస్టుద్వారా విద్యాబోధన పథకం ప్రభుత్వపరంగా అమలుజరుగుతుందా? లేక, విశ్వవిద్యాలయాలకే ఈ పనిని అప్పగిస్తారా? అదీగాక పోతే ప్రైవేటుసంస్థలకు ఈ పథకాలను అమలుపరచేందుకు అనుమతి ఇస్తారా? ఈ విషయాలు ఏమీ తెలియరావడంలేదు. ప్రభుత్వమే నడిపేటట్లయితే, విద్యను కూడా జాతీయం చేసినట్లు అవుతుంది. విశ్వవిద్యాలయాలు ఈభారాన్ని ఎంతవరకు నిర్వహిస్తాయో చెప్పలేము. అందువల్ల ప్రైవేటు సంస్థలకు ఈ కార్యభారాన్ని అప్పగిస్తే కొంతవరకు పనిజరగవచ్చు.

అయితే, ఈ పద్ధతిని అనుసరించి ఏయే రకాల విద్యలను బోధిస్తారో, ఏయే పరీక్షలకుఅనుమతిస్తారో శ్రీ మాలి చెప్పలేదు. దిగువ చదువులకు అయితే ఈ పద్ధతి అయోగ్యం; పైచదువులకు అయితే అందులో కొన్ని కష్టాలు, నష్టాలు వున్నాయి. ఇప్పటికే దేశంలో కళాశాలల్లో పరీక్షలు ఇచ్చి వచ్చిన వారికి ఉద్యోగాలు చూపించడం ప్రభుత్వానికి అసాధ్యంగావుంది. ఈ పద్ధతిని అనుసరించి మరికొంత మంది విద్యార్థులను తయారు చేస్తే అందువల్ల సమస్య మరీ జటిలం అవుతుంది. అంతేగాక ఈరకం విద్య కళాశాలలో చదివిన విధంగా ఎప్పుడూ వుండదు. పోతే నానాకాలపు చదువులను దేశంలో పెంచాలనుకుంటే, అందుకు ఇది ఒక పద్ధతి కావచ్చు.

విద్య విషయంలో ప్రభుత్వం ఆలోచనలు చూస్తే అది ఒకవింతగా కన్పిస్తుంది. దేశంలో విద్యాభ్యాస వయస్సు వచ్చిన వారికి తగినన్ని పాఠశాలలు లేవు. ఉన్న పాఠశాలల్లో శిక్షణ పొందిన అధ్యాపకులు కన్పించరు. అయితే ఈ రకం విద్యార్థులకు ఈ పద్ధతిని అనుసరించి విద్యాబోధన చేయవచ్చుగదా అంటే చెల్లదు. ఈ పోస్టు పద్ధతి విద్యలు, విద్యలో కొంత గడి తేరి పరీక్షలు ఇవ్వడం చేర్చిన వారికి మాత్రమే ఉపకరిస్తాయి. అందరికీ ఉపకరించవు. అందువల్ల ముందు పాఠశాలలు, అధ్యాపకులు మొదలైన సమస్యలను పరిష్కరించుకో గల్గితే తర్వాత, ఇటువంటి పద్ధతులు కొంత గాకపోతే, కొంతఅయినా పనిచేయవచ్చు.

ఆర్థికమైన కారణాల మూలంగా ఉన్నతవిద్యను అభ్యసించనేరని విద్యార్థులకోసం ఈ పథకాన్ని ఉద్దేశించిన పక్షంలో (అందుకే ఉద్దేశించాము అంటున్నారు) అప్పుడు ఏయే విద్యలలో ఈ కోర్సులు వుంటాయి? శాస్త్ర విద్యలకు ఈకోర్సులు పనికిరావు. అక్కడ లేబొరేటరీలు) వాటిలో ప్రయోగాలు అవసరం. పోతే, ప్లీడరీ పరీక్షలలో, వ్యాపార విద్యల పరీక్షలో, ఇతర చిల్లర సాంకేతిక విద్యలలో మాత్రమే ఈ పద్ధతిని అమలుజరిపే వీలు వుంటుంది. ఈరకం విద్యలవల్ల దేశంలో కొరత అవుతున్న సాంకేతికనైపుణ్యం లభిస్తుందా? లేక ఇందువల్ల ఆ చదువుకున్న వారికి భుక్తికి మార్గం ఏమన్నా ఏర్పడుతుందా? లేదా, వారికి శాస్త్రకట్టుగా విశ్వవిద్యాలయాలలో కళాశాలల్లో లభించే విధంగా విద్య లభ్యం అవుతుందా? ఈ సంగతులనుకూడా ఇక్కడ విచారణ చేసుకోవాలి. చదువుకోసమే చదువు అనే పద్ధతిలో అయితే, (అది ఏరకం చదువైనా) ఈ దేశంలో, 100కి 75 మంది అన్నాతురులయిన దేశంలో, ఆ పద్ధతి పనికిరాదు. చదువుకున్నందువల్ల ఆ చదువుకు జీవనోపాధికి మార్గం ఏదైనా కన్పిస్తుందా అన్నదే ప్రధానమైన అంశం. ఈ రకంగా విద్యవిషయమై ఆలోచించరాదని వాదించడం, దేశం పరిస్థితులు తెలియక చెప్పే మాటలే అవుతాయి. ఇప్పుడు ఈ పద్ధతిని అనుసరించడంవల్ల అటువంటి పురుషార్థం ఏమైనా ఒనగూడితే, మంచిదే. కాని పక్షంలో, ఈ పద్ధతి అటు ప్రభుత్వానికి, ఇటు విద్యార్థులకు కూడా చేతి చమురు వ్యవహారంగా తయారవుతుంది అంతేగాక, చదువుకున్నందువల్ల ప్రయోజనం లేమి అనే బాధ ఒకటి అధికమై విద్యార్థులలో నిస్పృహను సృష్టిస్తుంది.

అనధికారహోదాలో లావోస్‌కు భారత్ ప్రతినిధిని పంపదు

ప్రధాని వివరణ: పర్యవేక్షక సంఘ సమావేశం తక్షణ కర్తవ్యమంటే సలహా

ఢిల్లీ, జనవరి 18: లావోస్‌లోని పరిస్థితులను తెలుసుకొని నివేదించటానికిగాను ఒక అనధికార ప్రతినిధిని పంపటానికి భారత్ సుముఖంగా లేదని ప్రధాని నెహ్రూ నేటి పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :—"మనం తట మనంగానే లావోస్ బయలు దేరాలని సూచించబడింది. కీలక వార్తా పత్రిక ప్రతినిధి అలా పోవచ్చు. మరొకరు అలా వెళ్లవచ్చు. కాని వారిలాగా అనధికార హోదాలో వెళ్ళాలని భారత్ కు మోజులేదు. కేవలం వార్తా సేకరణకై ఒక వ్యక్తిని అనధికారంగా పంపటం భారత్ కు ఉచితంకాదు. లావోస్‌పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి భారత్ అధ్యక్షస్థానంలో ఉంది. మనం పంపే వ్యక్తికి ఆ అధికార హోదాతో ఏదోఒక విధమైన సంబంధం ఉండాలి.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునః సమావేశపరచాలి అనే భారత ప్రతిపాదన ఎదల వివిధ దృక్పథాలు కానవస్తున్నాయి. స్థూలంగా చెప్పాలంటే బ్రిటన్ ఈ ప్రతిపాదనకు సుముఖంగాఉంది. కొన్ని సందర్భాలలో, కొన్ని సూచనలు ఉన్నాయి. లావోస్‌పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి అధ్యక్షస్థానంలోఉన్న భారత్ జెనెవా సమావేశంలోని ఇరువురు సహాధ్యక్షులూ ఏదో ఒకటి చేయమని చెప్తే తప్ప ఏమీ చేయజాలదు. (బ్రిటన్ రక్షాల విదేశాంగ మంత్రులు జెనీవా మహాసభ సహాధ్యక్షులు) ఈ విషయంలో మనం వారి సలహా కొరకు నిరీక్షిస్తూన్నాం అన్నారు ప్రధాన మంత్రి.

"కొంతకాలంక్రితం లావోస్‌పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునస్సమావేశం చేయాలని భారత్ సూచించింది. ఇందొక రకపు నిరోధమనికాదు. లావోస్‌లో నానాటికీ దిగజారుతున్న పరిస్థితిని అదుపులో పెట్టగలదని, పరిస్థితులను కొంతవరకూ మెరుగు చేయగలదని మాత్రమే. ఇందువల్ల యుద్ధ విరమణ కూడా జరిగే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనపై అనేక ప్రతిపాదనలు వచ్చాయి. జెనీవా సమావేశంవంటి సమావేశాన్ని పర్యవేక్షక సంఘ సభ్యులు ఒకటి రెండు పొరుగు రాజ్యాల ప్రతినిధులకూ ప్రాతినిధ్యం కల్పిస్తూ ఏర్పాటు చేయాలని కంబోడియా సూచించింది. అలాంటి సమావేశానికి మనకు విధమైన అభ్యంతరమూలేదు. అయితే అలాంటి సమావేశం కొంతకాలం తీసుకుంటుందని మనం అభిప్రాయం వెలిబుచ్చాం. ఈలోపల లావోస్ పరిస్థితి దిగజారిపోతున్నది. అందువల్ల అంతర్జాతీయ సంఘం అక్కడికి వెళ్ళి కంబోడియా సూచించినవంటి సమావేశం జరుపాలా, అక్కరలేదా అని నిర్ణయించాలి. ఇదిలా ఉండగా లావోస్‌లో పోరు సాగుతూనే ఉంది. సైనిక పరిస్థితులు వృద్ధి చెందుతూ ప్రజాభిప్రాయంపై తమ ప్రభావాన్ని వెదజల్లుతున్నాయి" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

కృష్ణా, గోదావరి మిగులు జలాలు

పొరుగురాష్ట్రాల అపోహ: అల్లూరి వివరణ

ఏలూరు, జనవరి 17 : కృష్ణా—గోదావరి నదీ జలాల వినియోగానికి 1951 లో జరిగిన ఒడంబడిక ప్రకారం శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, నాగార్జునసాగర్ రెండవ దశ (పూర్తి పథకం) పోచంపాడు పూర్తి పథకం, రామపాదసాగర్ ప్రాజెక్టుకు యిచ్చిన కోటా పోగా ఇంకా మిగులు నీరు కలదని ఎవ్వరైనా ధృవపరిస్తే, వానిని సహేతుకంగా కేటాయించడానికి, ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగలదని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిచ్చట చెప్పారు.

అంతేకాదు. తనతోపాటు తన పొరుగు రాష్ట్రాల అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ కోరుతున్నందున మరింత ఉదారంగా అది వ్యవహరించగలదని కూడా పబ్లిక్ వర్క్స్ మంత్రి అన్నారు.

సహకారమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళితో కలిసి శ్రీ అల్లూరి ఏలూరు మీదుగా వెడుతూ వుండగా, రైలు స్టేషనులో జిల్లా కలెక్టరు శ్రీ వై. ఎం. నర్దార్‌ఖాన్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. జి. సల్దాన్నా, కుమారి మోతే వేదకుమారి (ఎం. పి.), ఎస్. కె. వి. కృష్ణావతారం, ఎన్. శ్రీనివాసరావు, మూర్తిరాజు (శాసన సభ్యులు) వి. వెంకట నారాయణ, ఎన్. సూర్యనారాయణ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

1951 ఒడంబడికకింద ఆంధ్రప్రదేశ్ అవసరాలకు మించిన కోటా నదీ జలాలు ఇచ్చారనే ఆరోపణకు మంత్రి శ్రీ అల్లూరి సమాధానం చెబుతూ, నిజంగా మిగులు నీరువుంటే, అది సముద్రంపాలు కానివ్వకుండా నివారించే దేశభక్తి ఆంధ్రప్రదేశ్‌కునిండుగా కలదన్నారు.

1951 ఒడంబడికకు ప్రాతిపదికగావున్న కృష్ణా, గోదావరి నదీ జలాల కొలతలు తప్పు అని, అసలు నీరు హెచ్చుగా కలదని కొందరు భావిస్తున్నందునే అసలు ఇలాంటివాదన జరుగుతున్నదన్నారు. అయితే 1951 ఒడంబడిక ఇందుకు సంబంధించిన నిపుణులమధ్య జరిగిందే కానీ ప్రాంతీయమైన, భాషా సంబంధమైన దృష్టితో జరిగింది కాదన్నారు. నిజానికి అసాడు ఆంధ్రరాష్ట్రం కూడా కీర్పడలేదని, మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం ఆంధ్రుకు, శ్రీ వెల్లోడి, శ్రీ జెయిన్ యార్ జంగ్ హైదరాబాద్‌కు, కేంద్ర ప్రభుత్వం సీవ్ ఇంజనీర్ శ్రీ ఖోస్లాలు, అందుబాటులోవున్నవీటిని హెచ్చు ప్రయోజనాలకు వినియోగించే దృష్టిలో నిష్పాక్షికంగా నదీ జలాలను కేటాయించారని కూడా శ్రీ అల్లూరి అన్నారు.

గోదావరిమీద ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం విరమించలేదని, సాంకేతిక సలహామీద రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని వదులుకున్నాకేనాని, ప్రాజెక్టును విరమించలేదని కూడా శ్రీ అల్లూరి ఈ సందర్భంలో పునరుద్ఘాటన చేశారు.

న్యూఢిల్లీ, జనవరి 17 : జనపనార పరిశ్రమలోని కార్మికుల కూలీ రేటు పెంపుపలసిందిగా, వేతన నిర్ణయ సంఘం ప్రభుత్వానికి సలహానిస్తూ ఒక నివేదిక సమర్పించింది.

గుడివాడలో లారీ ప్రమాదం

70 ఏళ్ల వృద్ధురాలి మరణం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జనవరి 18 : నిన్న మధ్యాహ్నం మునిసిపల్ మిడిల్ స్కూలువద్ద ఒకలారీ 70 సంవత్సరాల వయస్సుగల దిట్టకవి అన్నపూర్ణమ్మ మీదుగా పోయింది. ఆమె ఫుడ్ కోర్టు విరిగింది. స్థానిక మేజస్ట్రేటు ఆమెవద్ద మరణవాంగ్మూలం తీసుకున్న పిమ్మట మచిలీపట్టణం కేంద్ర ఆసుపత్రికి పంపాగు. ఆమె అక్కడ మరణించారు. డ్రయివరును పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. టౌను సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. మహబూబ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఏకా ఆంజనేయులు సతీమణి కాలధర్మం

గుంటూరు, జనవరి 17 : ప్రముఖ వ్యాపారులు శ్రీ ఏకా ఆంజనేయులు పంతులు ధర్మపత్ని శ్రీమతి ఆదిలక్ష్మమ్మ స్వగృహంలో మరణించారు. వయస్సు 60. ఇద్దరు కుమారులు, అయిదు గురు కుమార్తెలు వున్నారు. (స్వ. వి.)

అమెరికా భారతదేశాల సన్నిహిత సంబంధాలు

ప్రధాని నెహ్రూ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 17: "భారత-అమెరికాల మధ్య సత్సంబంధాలున్నవి. అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కెనెడీ ప్రభుత్వం క్రింద ఉభయదేశాలు యింకా సన్నిహితమవుతవి" అన్న ప్రధాని నెహ్రూ వాక్యాలను ఇక్కడ 'బార్టిమోర్ సన్' పత్రిక ప్రకటించింది.

ఈ పత్రిక ప్రతినిధి కార్యాలయాన్ని ప్రశ్నించగా, భారతరాజధానిలో ప్రారంభించారు. 'బార్టిమోర్ సన్' పత్రిక ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూలో ప్రధాని వెల్లడించిన అభిప్రాయాలను ఆ పత్రిక యిలా ప్రకటించింది.

"భారత్ దారిద్ర్యంనుండి విముక్తి పొంది, పారిశ్రామికంగా స్వయం సమృద్ధిపొందుటకు శ్రీ కెనెడీ, అయన ప్రముఖ సలహాదారులు భారత్ కు చేతనైనంతవరకు సహాయం చేస్తారని భావిస్తున్నాను. అమెరికాతో భారతి సంబంధాలు సన్నిహితమవుతున్నవి."

"కెనెడీ ప్రభుత్వానికి సంబంధించి సంతివరకు కొన్ని విషయాల్లో భారత్-అమెరికాలు యింకా సన్నిహితమవుతవి. శ్రీ కెనెడీతో సహా ప్రముఖ నాయకులు భారత్ ను అర్థం చేసుకున్నారు. భారత్ ఎదుర్కొంటున్న సమస్యల బాగా అవగాహన చేసుకున్నారని నా దృఢ విశ్వాసము.

కొన్ని ప్రపంచ సమస్యలపై ముఖ్యంగా లావోస్, కాంగో సమస్యలపై భారత్, అమెరికాల మధ్య అభిప్రాయ భేదాలున్నమాట నిజం. కాని ఈ విభేదాలు నశిస్తున్న పని భావిస్తున్నాను.

లావోస్‌లో ఘర్షణపడుతున్న పక్షాలకు అటు అమెరికా, యిటు రష్యా, చైనా కూటమి తొందరపడి ఆయుధ సహాయం చేసి బలపరుస్తున్నవి.

సైనికపద్ధతిని తొలగించటమే (సమస్యపరిష్కారానికి) 1954 జెనీవా మహాసభ, ముఖ్యవుద్దేశము. యుద్ధం ద్వారా పరిష్కరించే పద్ధతిని తొలగించడ మొక్కటే (జెనీవా సమావేశము) ఆచరణయోగ్యమైన విధానమని నేనిప్పటికి భావిస్తున్నాను.

నిరాయుధీకరణ, యితర ప్రపంచ సమస్యల చర్చించి పరిష్కరించెందుకు యింకొక శిఖరాగ్ర సమావేశాన్ని ప్రతిపాదించుటకై శ్రీ కెన్నెడీ అధికారస్వీకారానికి (ఈనెల 20 న) రప్పా వేచివుండవచ్చునని భావించాను.

ఒక విధంగా చూస్తే శిఖరాగ్ర సమావేశం త్వరలో జరుగవచ్చు ఇంకొక విధంగా చూస్తే తగినన్నాహాలు పూర్తి కానిదే శిఖరాగ్ర సమావేశం జరుగదు.

లారీని 'ఢీ' కొట్టిన ఎక్స్‌ప్రెస్ రైలు

9 మంది మరణం

న్యూ ఆర్లియన్స్, జనవరి 17: న్యూఆర్లియన్స్‌నుండి చికాగో వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఒక లారీతో ఢీకొనటంవల్ల తొమ్మిదిమంది మరణించారు.

ఈప్రమాదం న్యూఆర్లియన్సుకు ఉత్తరానఉన్న మాగ్నోలియా లెవెల్ క్రాసింగ్ వద్ద సంభవించింది.

కెరటాల తాకిడికి 300 ఇండ్లు నాశనం

మణిలా, జనవరి 17 : దక్షిణ ఫిలిప్పైన్సు ప్రాంతంలోని ఒక సముద్ర తీరపట్టణంలో, వువ్వెత్తున లేచిన కెరటాల తాకిడికి 300 ఇండ్లు సమూలంగా నాశనమయ్యాయని, 8,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని నేడిక్కడ పోలీసు ప్రకటనవల్ల తెలియవచ్చిన సమాచారం. జననష్టం ఎంతో అయినదీ వెల్లడికాలేదు.

లేఖలు:

కొండపల్లి ఖిల్లాలో చారిత్రక కట్టడాలు

చారిత్రక కట్టడాల రక్షణకు అవకాశం కల్గించిన ఆంధ్ర ప్రభుత్వ బిల్లు మిక్కిలి శ్లాఘనీయము. కృష్ణా జిల్లాలోని కొండపల్లి గ్రామము బొమ్మల పరిశ్రమకు భారతదేశమున పేరెన్నికగలది. కొండపై గల రెడ్డి రాజుల కోట (ఖిల్లా) ను గురించి ఆంధ్రావనిలో ఎరుగనివారుండరు. అన్ని ప్రాంతాల నుండి విద్యార్థి, యువక బృందాలు దర్శించి పోవుచుందురు. చరిత్ర ప్రసిద్ధి నొందిన ఈ కోట నేడు శిథిలావస్థలో మన్నది.

కోటలోని గొప్ప తటాకము, దిగుడు బావి, రెండు కోనేర్లు, వివిధ బజార్లు, ఏనుగు—గుర్రాల శాలలు, బ్రహ్మాండమైన ముఖద్వారములు, కోట చుట్టూ రక్షణ కేర్పడిన బురుజులు, గోల్కొండ ద్వారము, ధనాగారము, ధాన్యాగారము మున్నగున వన్నియు నేడు నామమాత్రాన విశిష్టమై యున్నవి. కోట ప్రాకారముపై గల చిత్రకళ నేటికినీ నిలచి ముగ్ధులను చేయుచున్నది. సింహద్వారము నిర్మాణమున కుపయోగించిన చెక్కడపు రాళ్ళు, వాటి సైజులు — యంత్ర సహాయములేని ఆ కాలపు పనివారి ప్రతిభను చాటుచున్నది. సైన్యాధిపతి సహరా చేయు ప్రదేశము ఉన్నతమైన రెడ్డ కొండ శిఖరముపై గలదు. ఆనాడు వారు రువయోగించిన ఫిరంగిని నేటికినీ కోటలో చూడగలము.

13వతాబ్దారంభములో చాలాకాలము పరిపాలించిన శ్రీ అనవేమారెడ్డిచే గ్రామంలో నిర్మింపబడిన శ్రీ వీరభద్రస్వామి ఆలయము, విద్యాధర గజపతి చెరువు—చరిత్ర ప్రసిద్ధి చెందినవి.

కోటను దర్శించుట కొచ్చే యాత్రికులు ప్రస్తుతము కొన్ని అసౌకర్యములకు గురియగుచున్నారు. కోట (ఖిల్లా) కు పోవుటకు సరియైన మార్గము వేసి, యాత్రికులకు విశ్రాంతి, వసతి భవనముల నిర్మాణమునకు పూనుకొని, గైడ్స్‌ను నిర్వహించుటకు ప్రభుత్వం శ్రద్ధ వహించ గోరుచున్నాను.

—కొండపేటి చంద్రమౌళి, (కొండపల్లి)

* * *

నాన్ బేసిక్ ట్రైనింగు విద్యార్థులస్టయిఫండు

ఆర్యా,

రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖాధికారులు తర్ఫీదు పొందిన ఉపాధ్యాయ విద్యార్థులకు యిచ్చిన 18 రూపాయల స్టయిఫండు వలెగాక ఈ సంవత్సరపు తర్ఫీదు పొందుచున్న ఆంధ్ర నాన్ బేసిక్ ఉపాధ్యాయ విద్యార్థు లందరకూ 35 రూపాయల సహాయ వేతనం మంజూరు చేసినారు. కాని కొందరు బోధనాభ్యసన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీనియర్ విద్యార్థులకు సహాయ వేతనం ఈయనవసరం లేదనీ, జూనియర్ విద్యార్థులకే స్టయిఫండు ఈయవలెననీ ఆలోచనలు సలుపుతున్నారు. అందుచే ఆంధ్రలో శిక్షణాలయములలో తర్ఫీదుగడుచున్న సీనియర్ విద్యార్థులకు కూడా సహాయ వేతనము మంజూరు చేస్తారనీ, ముందుముందు ఈవిషయమై ఉపాధ్యాయ బోధనాభ్యసన పాఠశాలా ప్రధానోపాధ్యాయులందరూ కృషి చేయాలనీ ప్రార్థిస్తున్నాను.

—"నరసింహం" (అమలాపురం).

* * *

కోస్తాగ్రామాలు

ఆర్యా,

సముద్రతీరమున నున్న గ్రామాలను కలుపునట్టి రాచబాట ఇంతవరకు ఆంధ్రలో లేదు. సాధారణముగా కోస్తా గ్రామాలు ట్రంకు రోడ్లకు 5 నుండి 12 మైళ్ల వరకూ దూరములో ఉంటున్నవి. కోస్తా గ్రామాల ప్రజలు తాలూకాఫీసులకు రావలెనంటే, బ్రహ్మ ప్రళయంగా ఉంటున్నది. వర్షాకాలంలో కోస్తా ప్రజల బాధలు చెప్పనలవిగాదు. మత్స్య పారిశ్రామికులున్న గ్రామాలకు రోడ్లు కావలెనంటే, విరాళాలు వెల్లించటమో లేక శ్రమదానము చేయటమో జరుగవలెనని సమితులు అడుగుచున్నవి. దినమంతా సముద్రంలోనో, ఏటిలోనో చేపలు పట్టనిదే ఎనిమిదణాలయినా సంపాదించలేని మత్స్య పారిశ్రామికుడు, వేరేగా రోడ్డు కొరకు శ్రమదానము చెయ్యవలెనంటే, తిండికి లేక వస్తుండాలి. ప్రభుత్వం కోస్తా గ్రామాలలో వేయవలసిన రోడ్లకు విరాళాలు అనే పద్ధతి రద్దుచేయ ఉత్తరువు విస్తుటయో లేక కేంద్రము నుండి సముద్ర ప్రాంత గ్రామాల రోడ్ల నిర్మాణము కొరకు ప్రత్యేకంగా గ్రాంటును పొందుటయో జరిపించవలెను. లేనియెడల ఈ కోస్తా గ్రామాలను రోడ్లతో కలిపే సమస్య పూర్తిగానం తప్ప మరొక 20 సంవత్సరాల ప్రణాళికలో నయినా ఈ రోడ్ల నిర్మాణం జరగదు.

—కొమర శంకరనారాయణ,
అధ్యక్షుడు ఆంధ్ర మత్స్య పారిశ్రామికసంఘం (కలింగపట్నం).

* * *

కైకలూరు-కోరుకొల్లు రోడ్డు స్థితి

ఆర్యా,

ప్రభుత్వ బస్ సర్వీసు ప్రారంభ మయినాక రోడ్లు అధ్వాన్న మవుతున్నవి. వాటిలో కైకలూరు—కారుకొల్లు రోడ్డు ఒకటి. దీని పొడవు 7 మైళ్ళు. ఈ లైనుమీద ఆర్. టి. సి. బస్సులు సుమారు ఒక సంవత్సరం నుండి తిరుగుతున్నాయి. ఇవి వచ్చిన తర్వాత రోడ్డు చాలాచోట్ల గోతులుపడి సామాన్య బండ్లు నడవడానికి కూడా ప్రమాదకరంగా ఉన్నది. దీన్ని బాగు చేయించే సూచనలే లేవు. బస్సుల కెదురుగా బండి వస్తే, తప్పుకోడానికి వీలు లేనంత తక్కువ వెడల్పుగా రోడ్డు ఉన్నది.

ధాన్యం రవాణా రోజు లవడం మూలంగా లారీలు గూడా బరువులు తోల్తున్నాయి. "వింజరంపాడు వంతెన" ఎగువ రోడ్డు మలుపు చాల ఇరుకుగా ఉండి బస్సులు తిరగడానికి అపాయంగా ఉన్నది. ఈ మలుపువద్ద బస్సు, లారీల డ్రైవర్లు అరచేతులలో ప్రాణాలు పెట్టుకుని బండ్లు తోలుతారు. ప్రయాణికులు భగవంతుని ప్రార్థించుకొంటారు. వెంటనే బాగుచేయించకపోవడం మూలంగా రోడు పూర్తిగా పునాదులు పెకలించి కొత్త రోడు నిర్మించవలసి ఉంటుంది.

సింగరాయపాలెం నుండి కోరుకొల్లుకు 9 మైళ్ళు రోడ్డు వేయాలని పదిహేను సంవత్సరాల నుండి పని ప్రారంభించి 6 మైళ్ల వరకు వేశారు. మిగిలిన మూడు మైళ్ళు పనికి యింకెన్ని సంవత్సరాలు పట్టాలో తెలియదు. ఇప్పటికి 3 సంవత్సరములు అయింది పని నిలిచిపోయి. యీ రోడ్డు గనుక పూర్తయితే బందరు నుండి సింగరాయపాలెం, కోరుకొల్లుల మీదుగా కైకలూరుకు బస్సు మార్గం దగ్గర 10 మైళ్ళు తగ్గుతాయి. బందరు నుండి అల్లూరు, పామర్రు నుండి అల్లూరులకు బస్సు నడపడంవల్ల ప్రభుత్వానికి యీ రోడ్డుపై ఆదాయం వస్తుంది.

కాబట్టి ప్రజా సౌకర్యం కొరకు, ప్రభుత్వ ఆస్తులను అభివృద్ధి చేయటానికి వెంటనే రోడ్డు బాగు చేయించవలసిందిగా జిల్లా పరిషత్తుకు, సమితులకు విజ్ఞప్తి.

—శ్రీ లక్ష్మీనాథ్, ఆడివి,
(కోరుకొల్లు).

* * *

నెల్లూరుజిలా మధ్య ప్రాంతం

ఆర్యా,

నెల్లూరు రైల్వే స్టేషన్ నుండి బుచ్చిరెడ్డిపాలెం 10 మైళ్ల వరకు అటునుంచి సంగం 10 మైళ్లు, అటునుంచి ఆత్మకూరు 10 మైళ్లు. అటునుంచి సోమశిల 15 మైళ్లు. అటునుంచి బద్వేలి 20 మైళ్లు. అటునుంచి కడప రైల్వే లైనుకు కూడలి ఇది ఒక మార్గము. కురిచేడు, దర్శి, పాదిలి, కనిగిరి, అలవంపాడు, బోడవంపాడు, ఆగిరాలం, పొన్నలూరు, కందుకూరు, కోగూరు, పలుకూరు, శింగరాయకొండ దీనికి రెండవ మార్గము. కంభం, తాడివారిపల్లె, దాసరిపల్లె, హనుమంతునిపాడు, కనిగిరి, లింగారెడ్డిపల్లె, కట్టకిందపల్లె, పామూరు, పరికుంటపాడు, దుత్తలూరు, కలిగిరి, సంగం, సీద్దీపురం, దగదర్తి, గండవరం, కోవూరు, నెల్లూరు దీనికి మూడవ మార్గము.

నెల్లూరు నుండి పాదలకూరు, గోనుపల్లె, దామూరు, రాపూరు, కలువాయి, కుల్లూరు, సోమశిల, బోయినపల్లె నుంచి కడప దీనికిరాల్గవ మార్గము. ఈ ప్రదేశపు ప్రజలు చాలామంది రైలు చూడలేదు. కేంద్రరైల్వేశాఖవారు ఈ రైల్వే సూచికను మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుకొని వెనుకబడిన యీ పల్లె ప్రజల సౌకర్యములను బాగుపరచవలసినదిగా కోరడమైనది.

—అప్పల ఆంజనేయులుగుప్త,
(జిల్లా ప్రయాణీకుల సౌకర్య సంఘ కార్యవర్గ సభ్యులు).

తృతీయ ప్రణాళికలో ప్రభుత్వరంగానికి 8 వేలకోట్లు

ఉత్పత్తి కోటాలకు నిధుల కేటాయింపుకు వ్యత్యాసం: ప్రధాని నెహ్రూ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 18: జాతీయ అభివృద్ధి మండలివారు తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం లక్ష్యిస్తున్న ఉత్పత్తి కోటాలకు ఖర్చు 8000 కోట్ల రూపాయలుగా అంచనా వేయటం అందుకై 7500 కోట్ల రూపాయలను కేటాయించడం న్యాయమైనదనీ, వాస్తవ దృక్పథంతో కూడుకున్నదని ప్రధాని నెహ్రూ నేడు వివరించారు.

లక్ష్యిస్తున్న ఉత్పత్తి కోటా ఖర్చుకూ, అందుకై కేటాయించిన ధనానికీ ఉన్న వ్యత్యాసాన్ని భర్తీచేయటానికి తృతీయ ప్రణాళిక అంచనాను పెంచుతున్నారు అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు.

"ఆర్థిక అంచనాను 7500 కోట్ల రూపాయలుగా నిర్ణయించటంలో జాతీయ అభివృద్ధి మండలి చాల నవ్యంగా వ్యవహరించింది. భవిష్యత్తులో పెట్టబడున్న ఖర్చు విషయమై ఖచ్చితంగా చెప్పటానికి వీలులేదు. కొంత తక్కువ కావచ్చు. కొంత తక్కువ కావచ్చు. అందువల్ల ఖర్చుకు ఒక మెట్టాన్ని నిర్ణయించటం అవసరం. ఈ ఖర్చుతో జరిగే ఉత్పత్తులు మరికొంత సాధన సంపత్తిని సమకూర్చవచ్చు. పులోభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు అవే వృద్ధి చెందుతాయి.

జాతీయ అభివృద్ధి మండలి 8000 కోట్ల రూపాయల ఖర్చుతో ఉత్పత్తి అంచనాలను తయారు చేసింది. 7500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టాలని నిర్ణయించింది. ఆపైన అదనపు సొమ్ము లభిస్తే, సరేసరి. కాకుంటే కొన్ని పథకాలను మెల్లగా నిర్వహించవలసి ఉంటుంది.

ఉత్పత్తి లక్ష్యాల ఖర్చు అంచనాలకూ, అసలు ఖర్చుకూగల వ్యత్యాసాన్ని గురించి చర్చ నిరర్థకమైనది. రెండూ ముఖ్య విషయాలే. ఆర్థిక దృక్పథం అవసరం. మన ఉత్పత్తిని నిర్ణయించేది ధనం. అలాగే ఉత్పత్తి లక్ష్యాల అంచనా. ప్రణాళికలోని ముఖ్యాంశం ఉత్పత్తి లక్ష్యాల అంచనాయే. ఉత్పత్తి లక్ష్యాల అంచనాను నిర్ణయించేవి ఆర్థిక ప

సరిహద్దు వివాదంపై చౌ ఎన్ లై అనుచిత వ్యాఖ్యకు నెహ్రూ విచారం

బద్ధశత్రువుకు కూడా ఈ ఊహ తట్టలేదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18: విదేశీ సహాయంతోనం సరిహద్దువివాదాన్ని భారతదేశం ఒక సాధనంగా వినియోగించుకుంటున్నదని చౌ ఎన్ లై ఆరోపించినందుకు ప్రధాని నెహ్రూ నేడు విలేఖరులగోష్ఠిలో తమ విచారం వెల్లడించారు. భారత దేశాన్ని దుర్ముఖుడైనవారికి కూడా ఇంతవరకూ ఇలాంటి ఊహ తట్టలేదని ప్రధాని అన్నారు.

చైనా అధికారులు, కొరకోరం పర్వతశ్రేణులకు పశ్చిమంగా ఉన్న భారత చైనా సరిహద్దు గురించిగాని, భూటాన్ సిక్కిం సరిహద్దును గురించిగాని చర్చించడానికి శ్రద్ధాసక్తులు ఏమీ కనబరచకపోయినా, యీ సరిహద్దుల విషయంలో భారత అధికారులు మన వాదాన్ని సుస్పష్టం చేశారు అని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశాలనుండి ఎక్కువ ఆర్థిక సహాయం సంపాదించుకోడానికి, దేశంలో అభివృద్ధికాముకమైన శక్తులను దెబ్బతీయడానికి, సరిహద్దు వివాదాన్ని భారతదేశం ఒక సాధనంగా వినియోగించుకుంటోందని, ఇందుకోసం యీ వివాదం పరిష్కారంకాకుండాచూస్తోందని, చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై చేసిన ఆరోపణకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ "శ్రీ చౌఎన్ లై అంతటివారు కేవలం ఆధారరహితమైన ఆరోపణ చేసినందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఈవిషయంలో విలోమపద్ధతిన (ఇప్పటి ధోరణికి ప్రతికూలమైన ధోరణిలో) చైనాసహాయం మనకు కావాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"జరిగినదేదో జరుగుతూనే ఉండకుండా లేకుండా సూటిగా కన్పిస్తున్న విషయం. లఢక్‌లో చైనా సైన్యాలు సువిశాలమైన మన భూభాగాన్ని ఆక్రమించాయని మనం చెబుతున్నాం. అట్లాంటి దేమీలేదని వారు (చైనీయులు) అంటున్నమాట నిజమే. ఇది (ఆక్రమిత ప్రాంతం భారత దేశానిదా కాదా అన్నది) యదార్థవిషయాలనుబట్టి తేల్చవలసిన సమస్య. మనకు ఎలాంటి సందేహాలులేవు. మనవాదం, మనవైఖరి సరియైనదని మునుపటికన్నా గట్టిసమ్మకం మనకు కుదిరింది. దీన్ని (సరిహద్దు వివాదాన్ని) ఇతర విషయాలతో ముడిపెట్టాలన్నదోహా, ఇంతవరకూ మనకు బద్ధశత్రువులకు కూడా తట్టలేదు"

శ్రీ నెహ్రూ: భూటాన్, సిక్కిం లను గురించి ఆలోచన జరగలేదు. చేలకొలదీ పుటలున్న పమా పేశిపు మినిట్స్ నేను అక్షరం అక్షరం చదవలేదు. దాన్ని గురించి, అదివరకు చైనా అధికారులు ఆశ్చే మాట్లాడలేదు. నేను కూడా వాటి విషయంలో (సిక్కిం భూటాన్) మనస్థితి విశదం చేయడం కోసమే మాట్లాడాలని తప్ప, వేరే చెప్పగలిగేదేమీ లేదు. భూటాన్ సరిహద్దువిషయం చర్చించేటప్పుడు అనేక విధాలుగా మనకు ఆవేశంతో సంబంధం ఉన్నదని కొన్ని ప్రత్యేక ప్రయోజనాలుకూడా అక్కడనే మనకు ఉన్నవని స్పష్టం చేశాం. ఆ విషయాలను చర్చించాలన్న ఆసక్తి చైనావారికన పరచలేదు. అంతేకాకుండా చర్చకు నిరాకరించాలని చెప్పడానికిలేదు, మనకు ముఖ్యమే అయినా సిక్కిం భూటాన్‌లకు సంబంధించి చైనాతో ప్రత్యేకం చర్చించాల్సిన సమస్య పరలేదు అన్నారు.

పాకిస్తాన్‌కు పశ్చిమ జర్మనీ దీర్ఘకాల రుణం

బాన్, జనవరి 18: పాకిస్తాన్ రెండవ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన పథకాలకు 15 మిలియన్ మార్కులు దీర్ఘకాల రుణంగా ఇవ్వటానికి పశ్చిమ జర్మనీ అంగీకరించింది.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మూడు రోజులు ఈ దేశంలో జరిపిన చర్చల ఫలితంగా ఈ ఏర్పాటు జరిగింది.

బ్రిటిష్ శాస్త్రవేత్త హాల్డేన్ నిరాహార దీక్ష

అమెరికన్ సమాచారశాఖ చర్యకు నిరసన

కలకత్తా, జనవరి 18: అమెరికన్ సైన్సు విద్యార్థిని కుమారి సుజాన్ బ్రౌన్, కెనడా విద్యార్థి గేరీ యస్. ఎ. బాటింగ్, ఇద్దరినీ తన ఇంటికి విందుకు రానివ్వకుండా అడ్డుపడి వేరే మరో కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అమెరికా సమాచారశాఖ చర్య పట్ల నిరసనగా ప్రఖ్యాత బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు శ్రీ జే. బి. యస్. హాల్డేన్ నిన్నటి నుంచి వారం రోజులపాటు నిరాహారదీక్ష ప్రారంభించారు.

"గత మూడు నెలలుగా నా వొళ్లు బాగా లావెక్కింది. అమెరికా సమాచారశాఖ వారి ఈ చర్య మూలంగా మొదలుపెట్టిన ఈ దీక్ష వల్ల నాకు కొన్ని పౌండ్లు తగ్గుతుంది." అని చమత్కారంగా అన్నారు.

శ్రీ హాల్డేన్ భారతదేశంలో స్థిరపడ్డారు. బ్యాంకాక్‌పూర్ వద్ద వుంటున్నారు. దంపతులిద్దరూ శాస్త్రీయ పరిశోధనా కార్యక్రమాలలోనిమగ్నులై వున్నారు. శ్రీ హాల్డేన్ వయస్సు 68 ఏండ్లు. ఈయన గత 14 అక్టోబరులో కొలంబోనుండి వస్తున్నపుడు ఎడమ కాలు కొద్దిగా దెబ్బతిన్నది. అందువల్ల విశ్రాంతి తీసుకుంటున్నారు. గణాంక సంస్థ పరిశోధనాగారానికి రావటం లేదు.

జనవరి 16న ఈ విందు జరగాల్సి వున్నది. దానికి వీరిద్దరితో పాటు మరో ముగ్గురు భారత శాస్త్రజ్ఞులను కూడా ఆహ్వానించారు.

"న్యూఢిల్లీలోని అమెరికన్ శాస్త్రవిజ్ఞాన అధికారి కోరికపై జనవరి 13న ఇద్దరు విద్యార్థులకు ఒక విందు ఏర్పాటు చేశాను. కొందరు భారతీయ విద్యార్థులను కూడా ఆహ్వానించాను. వారు వచ్చారు. అరుస్తూర సంటలసేపు కులాసాగా గడిపాం. ఆ సందర్భంలోనే 16వ తేదీన రాత్రి కూడా విందుకు రమ్మని పిలిచాను. ఆ రోజు గం. 7-30లకు నేను కలకత్తా వెళ్ళాను వారి కోసం. కాని తమకు అమెరికా సమాచారశాఖ కొన్ని చిక్కులు కలిగిస్తోందని, వారు విందుకు వెళ్ళటానికి వీలులేదని వారు శాసించారని పైగా ఎవరో ఒక అమెరికన్ అధికారితో విందావగించాలని ఆదేశించారని, వారిద్దరు నాకు చెప్పారు. ఇందుకు నిరసనగా వారం రోజులపాటు ఆహారం తీసుకోను. ఎందుకంటే అమెరికా సమాచారశాఖ వారు, భారతీయ శాస్త్రజ్ఞులకు అవమానకరమైనది." అని శ్రీ హాల్డేన్ వివరించారు.

సమాచారశాఖ డైరెక్టరు శ్రీ బార్ట్ లెట్ ఒక లేఖ వ్రాస్తూ శ్రీ హాల్డేన్ వారి పాటు అర్థం చేసుకుని ఇలా దీక్ష వహించ నిర్ణయించినందున తమకు విచారం కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ఆ విద్యార్థులిద్దరు వీలయినంతమంది ఎక్కువ భారతీయులను కలుసుకోవాలన్న అభిలాష వెల్లడించారని, వారు వుండేది కొద్ది రోజులని, అందువల్ల ఆ రోజున ఆ సమయానికి వేరే కార్యక్రమం సిద్ధం చేశామని వివరించారు.

ఈ లేఖలో అన్నీ అబద్ధాలేనని, తమకేమీ తృప్తికరంగా లేదని శ్రీ హాల్డేన్ అన్నారు. అమెరికా సమాచారశాఖ సాగిస్తున్న భారతి వ్యతిరేక, శాస్త్రీయ వ్యతిరేక, కార్యకలాపాలకు ఈ సంఘటన నిదర్శనమని శ్రీ హాల్డేన్ గతరాత్రి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

స్వదేశాలకు తిరిగి వస్తున్న ఆ ఇద్దరు విద్యార్థులు బొంబాయిలో ఈ విషయమై నేను మాటలాడుతూ భారతీయుల అభిప్రాయంలో నిరాహారదీక్ష బుద్ధిసంపన్నమైనదని వివరించి వెల్లడించారు.

మేము విందుకు వెళ్లలేక పోయినందుకు అయిన ఇంతగా బాధపడతారని తెలిసి వుంటే స్పష్టంగా వెళ్లి వుండేవారం. అమెరికా సమాచారశాఖ మమ్మల్ని శాసించిందన్న అభిప్రాయం అయినకూడా కలిగిందో మాకు తెలియదు. అమెరికా సమాచారశాఖ మా కలకత్తా కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. వారు మా పట్ల ఎంతో దక్షతగా ప్రవర్తించారు. జనవరి 14 న హాల్డేన్ దంపతులు మాకు చేసిన గౌరవం మాకెంతో ఆనందం కలిగించింది. 15 వ తేదీన కీలంలేదు, మరో కార్యక్రమం లేక పోతే, వస్తామని చెప్పాం. కాని మాకు వేరే కార్యక్రమం ఏర్పాటయింది. మేము శ్రీ హాల్డేన్ ఇంటికి రాలేమని తెలియజేయబడినట్లు అమెరికా సమాచారశాఖవారు మాకు చెప్పారు." అని కుమారి బ్రౌన్ తెలియజేసింది.

గత్త వ్యాపారానికి ప్రోత్సాహం

అప్పుడప్పుడు తప్పనిసరి అవుతోందని నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 18: గుత్త వ్యాపారపద్ధతికి ప్రభుత్వం ప్రతికూలం అయినప్పటికీ, పరిస్థితుల ప్రభావం వల్ల అటువంటి దానికి కొంత అనుమతించవలసివస్తోందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అన్నారు.

శ్రీ నెహ్రూ జరిపిన పత్రికా గోష్ఠిలో ఒక విలేఖరి ఇట్లా అడిగారు: గుత్త వ్యాపారపద్ధతులకు తాను వ్యతిరేకమనీ, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించటమే తన ధ్యేయమనీ కాంగ్రెస్ అంటున్నది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం అందుకు శ్రేయస్సు భిన్నమైన పనులు చేస్తున్నాయి. గుత్త పరిశ్రమల స్థాపనకు లైసెన్సులను కొంతమందికి బడా వ్యాపారస్థులకే ఇస్తున్నాయి. దీనికి మీరేమంటారు?

శ్రీ నెహ్రూ: ఒక్కొక్కప్పుడు పరిస్థితుల ప్రభావం వల్ల అటువంటి కేంద్రీకరణ తప్పనిసరి అవుతోంది. గుత్త వ్యాపారం అంటే ఇష్టం లేకపోయినా, పరిస్థితులను బట్టి కొంతనరకూ అది ఏర్పడుతూ వుంటాయి.

సామ్రాజ్యవాద శక్తులతో పోరాటమే సహజీవనం

క్రుశ్చేవ్ నిర్వచనం: జాతీయ ఉద్యమాలకు అంతర్జాతీయ కమ్యూనిజం సహకారం

మాస్కో, జనవరి 18: శ్రామికవర్గానికీ, సామ్రాజ్యవాదపు దురాక్రమణ శక్తులకూ మధ్య సిద్ధాంత రీత్యాను, ఆర్థికంగాను, రాజకీయంగాను, తీవ్రంగా జరిగే పోరాటమే శాంతియుత సహజీవనమనిసోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఈ నెల 16 న జరిగిన పార్టీ సిద్ధాంత కార్యకర్తల సమావేశంలో సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

81 దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటన వెలువడిన నెల్లాళ్ళకు ఈ నివేదిక రచించి సమర్పించారు. అప్పటి సమావేశాన్ని ముగిస్తూ ప్రసంగించాక శ్రీ క్రుశ్చేవ్ చేసిన మొదటి ప్రకటన ఇదే. దీన్ని సోవియట్ సమాచార సంస్థ నిన్న సాయింత్రం విడుదల చేసింది.

మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాల వ్యాఖ్యకి రచించిన సభ కాలంలో శ్రీ క్రుశ్చేవ్ అణ్వస్త్రాలతో జరిగే యుద్ధాలను, స్థానిక యుద్ధాలను, నిరసించారు. అయితే అంతర్జాతీయ కమ్యూనిస్టు శక్తులు జాతీయ విముక్తి ఉద్యమాలను బలపరచి తీవ్రతరమని స్పష్టంచేశారు.

ప్రపంచ కమ్యూనిజం తక్షణ, దీర్ఘకాలిక లక్ష్యాలను ఏ సోవియట్ నాయకుడూ వెలిబుచ్చనంత స్పష్టంగాను, ఖండితంగాను, శ్రీ క్రుశ్చేవ్ ఈ నివేదికలో విశదీకరించారని భావించబడుతున్నది.

కుటుంబ నియంత్రణ మహాసభల కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: సరోజినీ దేవి హాలులో ఈ నెల 29 న కుటుంబ నియంత్రణపై నాల్గవ అఖిలభారత మహాసభ జరుగుతుంది. కేంద్ర ఆహార మంత్రి శ్రీ పాటిల్ ప్రారంభం చేస్తారు. శ్రీయుతులు కర్మార్కర్, గోపాలరెడ్డి, పి. వి. జి. రాజు, శ్రీమతి సుమా చేరం ప్రసంగిస్తారు. శ్రీమతి స్వతంత్రి రామారావు అధ్యక్షతన వహిస్తారు.

ముగింపు ఉపన్యాసం నవమ్మగు శ్రీ భీమసేన్ చార్ చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన వహిస్తారు. మద్రాసు ఆరోగ్యమంత్రి శ్రీ మాడిశ్వేలు సాంకేతిక ప్రదర్శనను ప్రారంభించి వెల్లడిస్తారు.

ఆదిలాబాదుజిల్లాలో కమ్యూనిస్టుల బలం

బాగా తగ్గిపోయిన సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: ఆదిలాబాదు జిల్లాలో కమ్యూనిస్టుల బలం చాలా పడిపోయింది. గత వారం 10 పంచాయతీలకు ఎన్నికలు జరపగా ఒక్కదాంట్లోమాత్రం మెజారిటీ సంపాదించారు.

చాందా పెరీఫ్, సంకడి, పెనారి, బెల్లాంపూర్, చేల, ఛీరాడ్, ఖపర్తా, పెదల్వాడాలకు కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులే గెలిచారు. ఎపల్ కూడా పంచాయతీలో కమ్యూనిస్టులకు మెజారిటీ లభించింది.

ధన్‌సారీ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులు పోటీనుండి ఉపసంహరించుకున్నందున 6 గురు కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికయారు.

జోరాసంఘం పంచాయతీ ఎన్నికలలో పోటీ ముగాలమధ్య కుదిరిన వప్పందం మూలంగా 6 గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

కొత్త ప్రణాళిక మొదటి ఏడాది ఖర్చు 53 కోట్లు

రాష్ట్ర ప్రణాళికమంత్రి వెల్లడి

తెలంగాణాలో విద్యుత్ పరిశ్రమల అభివృద్ధికి 2 కోట్లు ప్రత్యేకించాలని ఆలోచన

హైదరాబాద్, జనవరి 18: తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరం 1961–62 లో రు 51 కోట్లు ఖర్చుచేసేందుకు ప్రతిపాదించబడిందని ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రణాళిక మంత్రి యిలా చెప్పారు:

"తెలంగాణా ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధిని పెంపొందించే దృష్ట్యా, తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమలకు ఋణంకాకరు, 2 కోట్లు కేటాయించుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ కేటాయింపు అంగీకరింపబడి, నిర్ణయమైతే 1961—62 లో వ్యయపరచే మొత్తము రు. 53 కోట్లు ఉంటుంది.

తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ప్రణాళిక అమలుకు తగిన డబ్బును సేకరించుటకు ఇబ్బందులుండవని భావించి, ఒక్కొక్క రాష్ట్రము మొత్తం తృతీయ ప్రణాళికకు, దానికి కేటాయించిన వ్యయంలో 14½% నుండి 15½% వంతు వరకు 1961—62 సంవత్సరం ప్రణాళికక్రింద ఖర్చు చేయవచ్చునని జాతీయ అభివృద్ధి మండలి నిశ్చయించింది. ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికా వ్యయానికి రు. 30 కోట్లు నిర్ణయించారు. ఈ ప్రాతిపదికపై రు. 0.29 కోట్లు, ఆంధ్రకు మొదటి సంవత్సరం సహాయం చేసేందుకు కేంద్రం హామీ నిచ్చింది.

తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరంలో మొత్తం ప్రణాళిక వ్యయంలో 7వ వంతు ఖర్చు చేయాలని ప్రణాళికా సంఘం కోరినా, రు. 305 కోట్లలో 6 వ భాగము మాత్రమే ఉపయోగించేందుకు వీలుగా పథకాలు తయారు చేయవలసిందని ఆ యా శాఖాధిపతులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

ప్రయోగాత్మక పథకాలకు మూడు బ్లాకుల నిర్ణయం

ఒక్కొక్కదానికి రు. 2 లక్షల ఖర్చు: మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: దేశంలో మానవ శక్తిని బాగా వినియోగించుకోవడానికి ఈ ఏడాది 32 ప్రయోగాత్మక పథకాలు (పైలట్ ప్రాజక్టులు) అమలుచేయాలని ప్రజాభిప్రాయసంఘం నిర్ణయించినట్లు మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు వెల్లడించారు. ఈ బ్లాకులలో రు. 2 లక్షలు చొప్పున ఖర్చు చేయాలనికూడా ఉద్దేశించారు. ఇట్టి ప్రాజక్టులు మూడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం కాగలవని మంత్రి తెలిపారు.

"ఈ పైలట్ ప్రాజక్టులకు నిర్ణయించిన బ్లాకులు ఇవి: గన్నవరం, ఇబ్రహీంపట్నం, కొమళ్లాలు 1960-61 లో అదనపు పనులక్రింద ఇక మూడు నెలలే మిగిలి వున్నందున రు. 50 వేలు ఖర్చుకు తగిన కార్యక్రమం, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇబ్రహీంపట్నం బ్లాకుకు రు. 125 వేలు, ఖర్చు చేసేందుకు ఒక కార్యక్రమం రచించారు. ఇబ్రహీంపట్నం బ్లాక్‌లో పైలట్ ప్రాజక్టుల క్రింద చిన్న నీటివనర్ల పునరుద్ధరణ, అప్రోచ్ రోడ్ల నిర్మాణం, బావుల త్రవ్వకం, పనులు జరుగుతాయి. ఇటువంటి పనులే తతిమా రెండు బ్లాకుల లోనూ కూడా అమలుచేస్తారు." అని వివరించారు.

రాజభవనం వార్తలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 17: మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విశాఖ మ్యూనిసిపల్ కాంగ్రెసువార్డు కార్యదర్శి శ్రీ యస్. నూర్యారావు, కేంద్ర ఇంధన శాఖ సలహాదారు శ్రీ దిల్‌దార్ హుసేన్, నేటి ఉదయం గవర్నరును కలుసుకుని మాట్లాడారు.

శ్రీమతి కుసుమ్ రాయ్ శ్రీమతి లలితా సచార్‌ను కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్ సచార్ ఈ పనుముఖ్యమంత్రికి దర్శనమిచ్చారు. సాయంత్రం అటవీశాఖామంత్రి శ్రీ పర్వతరాజు గవర్నరును కలుసుకుని సంభాషించారు.

సాయింత్రం గవర్నరు దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

'నేపాల్ భారత సంబంధాలు వ్యక్తుల ఇష్టానిష్టాలపై లేవు'

భౌగోళిక స్థితినిబట్టి ఉభయదేశాలు సన్నిహితంగా ఉండకతప్పదని నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 18: "భారత నేపాల్ మధ్య సన్నిహితమైన సంబంధాలు చరిత్ర, భౌగోళిక పరిస్థితినిబట్టి ఏర్పడి ఉన్నాయి. అంతేగాని ఏదో ఒక వ్యక్తి ఇష్టానిష్టాలపై ఆధారపడిలేవు" అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు :—

"ప్రస్తుత సమయంలో నేపాల్‌లో మన సంబంధాలను గురించి అట్టే చర్చించదలచలేదు. స్థూలంగా చెప్పాలంటే, నేపాల్‌తో మన సంబంధాలు ఏదో ఒక వ్యక్తి సద్భావంపైగాని, లేదా మన సద్భావంపైగాని, ఆ ప్రభుత్వం లేక యీ ప్రభుత్వం ధోరణిపైగాని ఆధారపడి లేవు. ఈ సద్భావంపై కొంతమటుకు ఆధారపడివున్నా, కేవలం అదే యీ సంబంధాలకు ప్రాతిపదికగా లేదు. చరిత్ర భౌగోళిక స్థితి దీటికి ఆధారభూతం. ఎవరూ వీటిని తేలికగా త్రోసిరాజనలేరు. భౌగోళికమైన ఉనికి, చరిత్ర ఇంకా అనేక యితర విషయాలు ఉన్నవి."

"ఈ సంబంధాలు (భారత నేపాల్‌ల మధ్య) మునుపటంత ఆత్మీయంగా లేకపోవచ్చు, లేదా మునుపటికన్నా బాగా ఉండిఉండవచ్చు. ఏదో ఒక ప్రసంగాన్నిబట్టి లేదా ప్రభుత్వం (నేపాల్) చేసే ఏదో ఒక తరహా చర్యనుబట్టి మనం ఇట్లా అనుకోవచ్చు. కాని నేపాల్‌ను భారత దేశానికి సన్నిహితం చేస్తున్న చరిత్రను, భౌగోళిక స్థితిని ఎవరు తప్పించగలరు."

ఇటీవల నేపాల్‌లో జరిగిన సంఘటనలను గురించి శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"అక్కడి సంఘటనల సంగతి నేను పార్లమెంటులో వివరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన అపాయం తగిలిందని అన్నారు. నేపాల్‌లో ఇది యిట్లా ఉండాలి అట్లా ఉండాలి అని చెప్పడం మన పని కాకపోయినా అదేదో చూచుకోవలసింది నేపాల్ ప్రజలే అయినా, ఇది (నేపాల్ ఇటీవలి సంఘటనలు) ప్రజాస్వామ్య పురోభివృద్ధికి దోహదకారిదని, ప్రజాస్వామ్యాన్ని వెనక్కు పట్టేస్తాయని మనం అభిప్రాయపడుతున్నాం. ఇప్పుడు కాకపోయినా కొంతకాలానికైనా వెనకడుగు తీసి ముందంజ వేయాలని ఉంటుంది."

"నేపాల్ విషయంలో మనకు ఆసక్తి ఉండటం సహజం. అవలు పొరుగు దేశంలో ఏం జరిగినా మనకు ఆసక్తి ఉంటుంది. నేపాల్ విషయంలో మరీ సహజం, క్షీభారత దేశంపైనే, కొన్ని నేపాలీ పత్రికలు అర్థం లేనటువంటి, అసహజమైనటువంటి ఆరోపణలు చేయడం చాలా దురదృష్టం. అలాంటి ఇప్పటి నేపాల్ ప్రభుత్వం కూడా, ఈ వార్తా పత్రికల విమర్శలతో తమకు సంబంధం లేదని చెప్పుకోవలసి వచ్చింది.

"భారతదేశం స్వాతంత్ర్యం పొందినది లగాయతూ, ఈ 12 ఏళ్లలో మనం ఎలా వ్యవహరించామో, ఆ రికార్డు యావత్తు ఎవరైనా పరిశీలించవచ్చు.

"నేపాల్ స్వాతంత్ర్యాన్ని పూర్వపు బ్రిటిష్ ప్రభుత్వం ఖచ్చితంగా అదుపులో పెట్టించింది. అంతరంగికంగా వారు (నేపాల్) స్వతంత్రులే కాని, స్వాతంత్ర్య మంటే అంతరంగిక స్వపరిపాలన కాదు గదా. స్వాతంత్ర్యమన్నది ఇతర దేశాలతో సంబంధాలు బాంధవ్యాలను ఏర్పరుచుకోడానికి కూడా వర్తిస్తుంది. కాని అటువంటి స్వాతంత్ర్యం ఆరోజుల్లో లేదు. మనం స్వాతంత్ర్యం పొందినతర్వాత ఏ విధమైన వాదోపవాదాలు లేకుండా నేపాల్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని గుర్తించాము. ఇనుకటి ప్రభుత్వంతో—విప్లవం తరువాత ఏర్పడ్డది కాదు—రాజుల ప్రభుత్వం పడిల్లి క్రితం మనం కుదుర్చుకున్న సంధి ఒప్పందపత్రికలోనూ, అందుకు సంబంధించి మార్చుకున్న పదవులలోనూ భారతి నేపాల్ మధ్యనున్న ప్రత్యేక సంబంధాలున్నట్లు ఉదాహరణగా చేసిన మాట నిజం. మనం వాళ్ల స్వాతంత్ర్యానికి అడ్డు రాలేదు. వాళ్ల స్వాతంత్ర్యం వానాటికి విస్తృతమైంది. మనం కూడా సంతోషించాం. పడిల్లి క్రితం నేపాల్‌కు ఒక్క లండన్‌లో తప్ప మరెక్కడా రాయబారి లేదు. వాకు తెలిసినంత మటుకు ఢిల్లీలో కూడా కౌన్సిల్ జనరల్ తప్ప రాయబారి ఎవరూ లేరు.

ఒక విలేఖరి: భూటాన్లలో బ్రిటిష్ రెసిడెంటు ఉన్నారు.

శ్రీ నెహ్రూ: మీరు చెప్పిందినిజమే. బ్రిటిష్ రెసిడెంటుకు మనరాయబారికి పోలిక లేదు.

కొన్ని ప్రత్యేకపరిస్థితులలో రక్షణ నగైరా ఉభయదేశాలు పరస్పరం చర్చించుకోవాలని సంధి ఒప్పందంలో ఉన్నది. అదంతా సంధి ఒప్పందం రీత్యా విధిగా జరగాలని కాదు. చరిత్ర; భౌగోళిక స్థితిని బట్టి వచ్చిన బాధ్యతలు: మీరు కోరితేమీద వ్రాసుకున్నా లేకపోయినా, ఈ బాధ్యతను తప్పించుకోలేరు.

అప్పటినుంచీ నేపాల్‌ను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం. ప్రపంచ వ్యవహారాలలో నేపాల్ యథోచితమైన పాత్రనిర్వహిస్తారని మనం ఇవ్వగల పరామర్శ ఇచ్చాం.

ఖనిజసంపద సర్వే: వినియోగం

ఖనిజ అభివృద్ధిసంస్థ బాధ్యతలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 17: రాష్ట్రంలో ఖనిజాల సర్వేను వినియోగానికి కొన్ని ప్రాజక్టులను అమలుచేసే బాధ్యతలను త్వరలో ఏర్పాటుఅయ్యే ఖనిజ అభివృద్ధిసంస్థ స్వీకరిస్తుంది. నెల్లాళ్లలో ఈ సంస్థ నెలకొల్పబడగలదని అధికార ప్రతినిధి తెలిపారు. ఈవిషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ యం. యస్. కృష్ణన్, శ్రీ మహదేవన్‌లను ప్రభుత్వం సంప్రతిస్తున్నది. ఆప్లయిడ్ సైన్సుశాఖకు చెందిన శ్రీ లోకనాథన్ ఈ నెలలోనే హైదరాబాదు వస్తున్నారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన భూగర్భ సంపద సర్వే పూర్తిగా సంతృప్తికరమైనదిగా చెప్పలేమనీతోచిందని అధికార ప్రతినిధి వివరించారు. ఇప్పుడు ఏర్పడే సంస్థ సరిగా సర్వేచేసిన పక్షమ వినియోగంగురించి వివరంగా నివేదిస్తుంది. ఇంతవరకు ఖనిజాల వినియోగం కూడా సరిగా జరగలేదని ప్రభుత్వభావం. ఈ లోపాల దిద్దుబాటుకు, ఖనిజసంపద పూర్తి వినియోగానికి ఈ సంస్థ కృషి చేస్తుంది.

మందుల ఉత్పత్తి జాతీయం

30 ఏళ్ళలో కాగలదని కర్మార్కర్ వెల్లడి

పూనా, జనవరి 17: వైద్య సదుపాయాలు సంఘ పరంకావాలని, వచ్చే 30 ఏళ్లలోను మందుల తయారీ జాతీయం కాగలదని, అప్పుడు అవి కొనుగోలు ధరకే ప్రజలకు లభ్యం కాగలవని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ నేడు పింప్రీవద్ద హిందూస్తాన్ ఆంటిబయోటిక్స్ కర్మాగారాన్ని ప్రారంభించారు.

"ఈ పరిశ్రమ ఇప్పటికే ఎంతో ప్రగతి సాధించింది. ఇక్కడ తయారు చేయబడుతున్నవి ఎగుమతి అవుతున్నాయి

పంచాయతీల ద్వారా ఆస్తి పన్ను వసూలు ఏర్పాట్లు

గెజెట్‌లో నిబంధనలు ప్రకటన

హైదరాబాద్, జనవరి 16: ఆస్తి పన్ను పంచాయతీలు వసూలుచేయడానికి సంబంధించిన ముసాయిదా నిబంధనల ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 12వ తేదీఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించారు. ఈనిబంధనల తయారుచేయాలని ప్రతిపాదించి వుండినారు.

నిబంధనల ప్రకటించిన 6 వారాల తర్వాత, ఆకాలంలో వచ్చే ఆక్షేపణలతో సహా ముసాయిదా నిబంధనల పరిశీలించటము జరుగుతుంది ఈ నిబంధనల వల్ల ప్రతి మనిషి తన ఆస్తిని బట్టి ఎంత ఆస్తిపన్ను చెల్లించవలసింది పంచాయతీ అధ్యక్షుడు నిర్ణయిస్తారు. పంచాయతీ అధ్యక్షుడు చెల్లించవలసిన ఆస్తిపన్నును పంచాయతీ ఇన్‌స్పెక్టరు మదింపు వేస్తాడు

ఒక భూమిపైన లేక ఇంటిపై న్యాయంగా ఎంత సాలుసరి మొత్తం అద్దె వస్తుందని భావించబడుతుందో ఆ మొత్తంను వాటిపై వచ్చే సాలుసరి అద్దెగా పరిగణిస్తారు.

ఎవరైనా ఒకరి ఆస్తిని (ఇల్లు, భూమివగైరా) అద్దెకు తీసుకొని, మరొకరికిఅద్దెకిస్తే, అసలుదారు చెల్లించే అద్దె తాను మరొకరిని వసూలుచేసే అద్దెలో ఏది ఎక్కువైతే, దానినే సాలుసరి బాడుగగా పరిగణిస్తారు. రిపేండ్లు కొరకు సారి ఆదాయపు పన్ను పుస్తకాలను పంచాయతీ అధ్యక్షుడు మార్పిస్తాడు. ప్రభుత్వ అదేశిస్తే మొదటి మార్పుకు రెండోసారి మార్పుకు వ్యవకాలంలో కూడా ఎప్పుడైనా మనుకాల పూర్తిగా మార్పవచ్చు.

క్రొత్తభవననిర్మాణం ప్రారంభించి పూర్తి చేసినా, ఉన్నభవనం పెంచలేక పునర్నిర్మించి లేక మరమ్మతు చేసిబాడుగ పెంచితే గృహయజమానికాని లేక బాడుగకుండేవారు కాని 15 దినాల్లో పలవ్రాతిమూలకంగా పంచాయతీ అధ్యక్షునికిగాని లేక ఇందుకుగాను నియమించిన అధికారికిగాని తెలియజేయాలి.

ఆస్తిపన్ను విధించబడిన ఆ సివిలువ అసెస్‌మెంట్ తరువాత తగ్గితే అర్థ సంవత్సరానికి 30 దినాలు ముందుగా ఆస్తిపన్నును తగ్గించమని ఎప్పుడైనా ఆస్తిదారు కోరవచ్చు.

పన్ను మదింపుకు సంబంధించినంత వరకు పంచాయతీ అధ్యక్షునికి ఈ నిబంధనలక్రింద వుండే అధికారాలను ఆపంచాయతీకి సంబంధించిన జిల్లా పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ ఆఫీసరు లేక పంచాయతీ ఇన్స్పెక్టరు ఉపయోగించవచ్చు.

పాల సరఫరాపథకం క్రింద ప్రభుత్వం నిరయించిన లక్ష్యాన్ని చేరుకొన్నది. ఇక నుంచి పాల సరఫరాకు క్రొత్త కార్డులను యివ్వరు. క్రొత్త కార్డుల కొరకు ప్రజలు సంపిడీ కేంద్రాలకు రావద్దని కోరుతున్నారు.

రాజధానిలో చిన్న పరిశ్రమలకురు.1కోటి

మంజూరు చేయాలని జమియత్ వినతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: నగరంలో చిన్నరకం పరిశ్రమల స్థాపనకు భారతప్రభుత్వం రు. 1 కోటి మంజూరు చేయాలని గ్రేట్ జమియత్ ఉలేమా నేడు కేంద్ర నీటి వనరుల మంత్రి శ్రీ ఫఖీర్ మహమద్ ఇబ్రహీంకు సమర్పించిన స్వాగతపత్రంలో కోరింది. మంత్రి గౌరవార్థం ఈ సంస్థ కార్యాలయంలో సత్కార సభ జరిగింది.



మదాస్ స్టేడియంలో అగ్నిప్రమాదం.

పురపాలకసంఘాలు రాబడిని పెంపొందించుకొనే అవకాశం

చట్టాన్ని సవరించటానికి మద్రాస్ ప్రభుత్వ ఆలోచన

మద్రాసు, జనవరి 17: మద్రాసు నగర పురపాలకసంఘం, 2 లక్షల జనాభాకు పైబడ్డ పెద్ద పురపాలకసంఘాలు తమతమ ఆదాయాలు పెంచుకోడానికి వీలుగా నగర, జిల్లా పురపాలక సంఘ చట్టాన్ని సవరించే విషయం ఆలోచనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ పత్రికావిలేఖరులతో అన్నారు.

ప్రజాఅవసరాలను తీర్చటానికి పురపాలక సంఘాల ప్రస్తుత ఆదాయం చాలటంలేదు. తగిన రాబడిని కల్గించటానికి చట్టాన్ని సవరించాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మద్రాసు ముఖ్యమంత్రి అన్నారు.

అమెరికా విమానం దగ్ధం: 5 గురి మృతి

ఫోర్ట్ కాంబెల్ (కెంటకీ), జనవరి 16: అమెరికా విమాన బలానికి చెందిన సి-119 సైనిక రవాణా విమానం ఒకటి గత రాత్రి ఇక్కడికి ఉత్తరంగా నేలగూలి దగ్ధమైపోయినప్పుడు అందులోని మొత్తం 5 గురు సిబ్బంది మరణించినట్లు సైనికశాఖ ప్రతినిధి తెలియజేశారు.

వాసలో నేలమీద దిగటానికి వస్తూ ఈవిమానం కూలిపోయింది.

మధ్యాహ్న భోజన పథకం

పంగపల్లిలో ప్రారంభం

హైదరాబాద్, జనవరి 16: ఉచిత మధ్యాహ్న భోజన పథకానికి పంగపల్లి గ్రామంలో నల్గొండజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. యన్. రెడ్డి ప్రారంభోత్సవంచేశారు. పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వి. లక్ష్మీనరసయ్య అధ్యక్షతవహించారు.

మధ్యాహ్న భోజనపథకం ప్రాముఖ్యత 1961 జూనునుండి అమలుపరచవలసిన నిర్బంధ ప్రాథమిక విద్యకు దానికగల సంబంధమును శ్రీ రెడ్డి వివరించారు.

పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చవలసిందిగా పంచాయతీ అధ్యక్షులకి, సభ్యులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాలకుఒకభవనంనుమంజూరు చేయాలని, గ్రామానికి విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలతరఫున, పంచాయతీ బోర్డుతరఫున విజ్ఞప్తిచేస్తూ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ నారాయణ విజ్ఞాపనను అందచేశారు.

విజయా పబ్లికేషన్స్

విశాలాంధ్ర పాఠక లోకానికి, బాలలకి సమర్పించు పత్రికలు

తెలుగుతార

చలనచిత్ర సచిత్ర పక్ష పత్రిక.
ఎడిటర్ : కుమార్ మహతి
1/4 డెమ్మీ సైజు. సంచిక 50 న. పై.
త్రివర్ణ ముఖ చిత్రాలు - నటీనటుల ఆర్ట్ పల్లి మెంటు-ప్రశ్నలు సమాధానాలు - కార్టూన్లు నవ్య రచనలు - సమీక్షాత్మకమైన సూచనలు.

బాలప్రభ

పిల్లల కథల బొమ్మల మాస పత్రిక.
ఎడిటర్ : జి. మునిరత్నం నాయుడు
1/4 క్రౌన్ సైజు, సంచిక 40 న. పై.
ప్రముఖుల రచనలతో-రంగు రంగుల బొమ్మలతో-తీయనైన పాటలతో-గేయ నాటికలతో-బొమ్మల భాగవతంతో - ఈ నెల 30 వ తేదీకి విడుదల అవుతుంది.

ఆంధ్రదేశమందన్ని ప్రాంతాలలోనూ - దురుకైన ఏజంట్లు కావాలి.

వివరములకు : విజయా పబ్లికేషన్స్,
నెం. 10, 2వ వీధి, 8 వ మెయిన్‌రోడ్, కె. ఎ. టి. నగర్, మద్రాస్-15.



పంచవర్ష ప్రణాళికాకాలంలో గృహనిర్మాణాకి 1500కోట్లు

జీవితభీమా సంస్థ నిధులకు కూడా వాడే ఆలోచనకలదని శ్రీ కె.సి. రెడ్డి వెల్లడి

బెంగుళూరు, జనవరి 17: మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గృహనిర్మాణానికి 1500 కోట్ల రూపాయలు వెచ్చించబడతాయని కేంద్ర, గృహనిర్మాణశాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఈ సాయంత్రం యిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు,

కేంద్రప్రభుత్వశాఖలు, రాష్ట్రప్రభుత్వాలు, ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలు పురపాలక సంఘాలు ప్రైవేటు సంస్థలు ద్వారా ఈ నిర్మాణ కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు.

ప్రణాళికలో తెలిపినవి గాకుండా, యితర గృహనిర్మాణాలకు జీవితభీమా సంస్థనుంచి డబ్బు తీసుకు నేందుకు ఆలోచిస్తున్నామన్నారు. అదియింకా ఆలోచనలలోనే వుందని కేంద్ర మంత్రి చెప్పారు.

తన మంత్రిత్వశాఖ ఆరు పథకాన్ని అమలు పరుస్తున్నదని, దానికొరకు మూడవ ప్రణాళికలో 157 కోట్ల రూపాయలుమంజూరవుతాయని ప్రస్తుత ప్రణాళికలో మాత్రం 84 కోట్లువున్నాయని అన్నారు శ్రీ రెడ్డి. ఇతర మంత్రిత్వశాఖలు గృహనిర్మాణంలో 600కోట్ల రూపాయలు మూడవ ప్రణాళికలో ఖర్చు చేయవచ్చును. రెండవ ప్రణాళికలో 500 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల కొరకు గృహనిర్మాణ పథకం మొకటి పూర్తయిందని చెప్పారు. గృహనిర్మాణాల కొరకు జీవితభీమా సంస్థ, రిజర్వుబాంకు, పురపాలక సంస్థలు, కేంద్ర భారీ పారిశ్రామిక సంస్థలు ఎక్కువ డబ్బును ఖర్చు పెడుతున్నాయన్నారు. మూడవ ప్రణాళికలో ప్రైవేటు సంస్థలకు మంజూరు చేసిన 4000 కోట్ల రూపాయలలో ఇళ్లు, తదితరమైన ఏర్పాట్లకు 1250 కోట్ల రూపాయలు వెచ్చించాలని నిశ్చయించారు. ఒక్క ఇళ్లు కట్టించడానికిమాత్రం 600 నుంచి 700 కోట్ల వరకు వుంటుంది. మొత్తంమీద గృహనిర్మాణ నిర్వహణ పథకంక్రింద ఏజెన్సీల ద్వారా 1500 కోట్లు వెచ్చిస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు.

మూడవ ప్రణాళికా కాలంలో నిర్మాణాల కవసరమైన ముడిసరుకులు ఎక్కువ లభ్యమవుతాయన్నారు. సిమెంటు పరిస్థితి మునుపటికన్న మెరుగైందని, వచ్చే ఆరుమాసాల్లో ఉక్కు విరివిగా దొరుకుతుందని చెప్పారు.

రెండవ ప్రణాళికలో తన మంత్రిత్వశాఖకు మంజూరు చేసిన డబ్బును పూర్తిగా వెచ్చిస్తామని కేంద్ర మంత్రి ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

పశ్చిమ సరిహద్దునపాకిస్తాన్‌తో ప్రదేశాలపరటా సంపూర్తి

కొత్త తనిఖీ కేంద్రంవద్ద భారత్ పతాక ఆవిష్కరణ

ఫిరోజ్‌పూర్, జనవరి 17: పాకిస్తాన్, పంజాబుల 126 మైళ్ల సరిహద్దు పొడవునా ప్రదేశాలను పరటా చేసుకోవటం నేడు పూర్తి అయింది.

పంజాబులో ఈ పరటా జరిగిన ప్రాంతం ఫిరోజ్‌పూర్ జిల్లాలోవుంది. ఈ పరటావల్ల దాదాపు 17000 మంది ప్రజ అటూ ఇటూ కదలవలసి వచ్చింది. వీరికి సుమారు 40 లక్షల రూపాయలు పరిహారంగా ఇస్తారు.

భారతదేశంనుంచి 25679 ఎకరాలు ప్రదేశం పాకిస్తాన్‌కు వెళ్లింది. దానికి బదులుగా 28,105 ఎకరాల ప్రాంతం భారతదేశానికి వచ్చింది. మొత్తం 108 గ్రామాలు పూర్తిగానీ, పాక్షికంగా గాని ఈ పరటాకు లోనైనాయి.

రెండుదేశాల సైన్యాలు క్రొత్త స్థావరాలలో కుదురుకొన్నాయి. హుసేనీవాలా హెడ్ వర్క్స్ దగ్గర పాకిస్తానీ సేన 1200 గజాలు వెనక్కు వెళ్లిపోయింది. కొందరు భారతీయ అధికారులూ, అనధికారులూ, 1931 లో సర్దార్ భగత్ సింగ్ దహనక్రియ జరిగిన చోటుకు వెళ్లి చూశారు.

క్రొత్తగా ఏర్పాటైన తనిఖీ కేంద్రం వద్ద ఫిరోజ్‌పూర్ డిప్యూటీ కమిషనరూ, సరిహద్దు ప్రాంత పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలూ, పాకిస్తానీ అధికారులను కలుసుకొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పిమ్మట అక్కడ చేరినవారందరి సమక్ష్యాలమధ్య భారతపతాక ఎగురవేయబడింది. సౌహార్దా-నూన ఒడంబడికను అమలుజరపటంలో ఏర్పడిన సుహృద్భావ వాతావరణం ఇకముందుకూడా వుండాలనే ఆశను ఉభయ పక్షాలవారు వెల్లడించారు.

జంషెడ్‌పూర్‌లో విద్యాభ్యాసానికి ఏర్పాటుచేసిన వసతులలో, పనివారికి తీరికవేళలలో శిక్షణ ఇవ్వడం ఒకటి ఎన్నతగ్గది. ఉద్యోగరీత్యా చేసే పని పూర్తికాగానే, జి. ఏ. పాత్రక్ లాటి కార్మికులు ఈ విధంగా తమ విజ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటారు. క్రొత్తవిద్యలలో తరిఫీదై నైపుణ్యం గడిస్తారు.

పాత్రక్ టాటా సంస్థలో ఆఫీసు బాయ్‌గా చేరాడు, అది 1929 లో. తరువాత కంపెనివారి రాత్రి పాఠశాలలో చదువుకుని 1944 లో మెట్రిక్యులేషన్ ప్యాసయ్యాడు. దరిమిలాను జంషెడ్‌పూర్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి సాయంకాలం పూట బేసిక్ మెకానికల్ ట్రాయిలింగు నేర్చుకున్నాడు. 1954 - అతన్ని విదేశాలకు పంపించారు. కెనడా, అమెరికా, పశ్చిమజర్మనీ, హాలండ్ దేశాలకు వెళ్లి 'సింటర్ ప్లాంట్' నడపడంలో తరిఫీదయ్యాడు. ఈనాడు, టాటావారి ఇరవై లక్షల టన్నుల, విస్తరణ పథకంకింద నెలకొల్పిన 'సింటర్ ప్లాంట్'కు అతనే ముఖ్య నిర్వాహకుడుగా ఉంటున్నాడు.

ఈ విధంగా, చిన్నవాడు చదువుకొనే అవకాశాలు లేకపోయినా, పాత్రక్ లా సాధన శక్తి, ఆసక్తి ఉన్నవారెందరో జంషెడ్‌పూర్‌లో విద్య నార్జించి శిక్షణపొంది వృద్ధికి వస్తున్నారు-జంషెడ్‌పూర్‌లో పరిశ్రమ అనేది జీవనాధారమే కాదు-జీవన విధానం కూడా.

జంషెడ్‌పూర్
ఉక్కు నగరం

The Tata Iron and Steel Company Limited

IW-TTN 4660

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S RadhaKrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Smabhu Prasad. Phone :Madras 2544 & 21747 Hyderabad : 5703.